

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
No: KNL/3`78(D)/2026`2028

## సోలార్ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేయాలి



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 193 పేజీలు - 08 వెల - 05/- శుక్రవారం 10-07-2026

# 'మీ భూమి- మీ హక్కు'



- రాజముద్రతో పాస్ పుస్తకాల జారీ.. రైతులకు ఆస్తి పన్నును ఎన్టీఆర్ రద్దు చేశారు
- నేను ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాను.. సరిహద్దు రాళ్లపై నాడు జగన్ బొమ్మలు
- తండ్రికి సమాధి వద్ద పూజలు.. తల్లికి క్షోభ.. ఇలాంటి వాడు సమాజానికి అవసరమా?
- సీతమ్మను నీచంగా మాట్లాడిన రావణ్‌కు గొడ్డలి పార్టీ ఆర్థిక సాయం.. ఇది న్యాయమా?
- గత ఐదేళ్లూ రాయలసీమలో రక్తచరిత్ర.. దాన్ని స్వర్ణ, రైజింగ్ సీమగా మారుస్తున్నా
- 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70,605 పుస్తకాల పంపిణీయే లక్ష్యం

నంద్యాల, జూలై 9 భవిష్యత్‌లోనూ ప్రజల ఆస్తులను ఆక్రమించకుండా, ప్రజల ఆస్తిపై ప్రజలకే సర్వహక్కులు ఉండేలా రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో గురువారం జరిగిన 'మీ భూమి- మీ హక్కు' గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా బనగానపల్లె తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం 'మీ భూమి- మీ హక్కు' గ్రామ సభలో రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... గడిచిన రెండేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోందన్నారు. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. "గత ఐదేళ్ల పాలనలో తమ మాట వినని రైతుల భూములను 22ఏలో పెట్టి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములను లాక్కునేందుకు ప్రయత్నం చేశారు. మేం అధికారంలోకి రాగానే ఆ దుర్మార్గ చట్టాన్ని రద్దు చేసి, భూ వివాదాలకు చెక్ పెట్టాం. ధృడ సంకల్పంతో ముందుకుపోతున్నాం. గత పాలకులు భూమి పత్రాలపైనా..సర్వే రాళ్లపైనా తమ ఫొటోలు





ముద్రించుకున్నారు. ఆ ఫొటోల పిచ్చిని తొలగించేలా, కట్టుదిట్టమైన రాజముద్రతో పాసు పుస్తకాలను రైతులకు అందజేస్తున్నాం. అంతేకాకుండా నవాబుల పాలన నుంచీ సుదీర్ఘంగా ఉన్న భూ సమస్యలను కూడా పరిష్కరించాం. పేద రైతుల కష్టాలను గుర్తించి భూములపై పన్నును రద్దు చేసిన మహానీయుడు ఎన్టీఆర్. అదే స్ఫూర్తితో 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70,605 పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసి, ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే నా లక్ష్యం." అని చంద్రబాబు అన్నారు. సంతృప్తి స్థాయిలో నంద్యాల జిల్లా రాష్ట్రంలో 16వ స్థానంలో ఉందని, మరింత మెరుగైన ఫలితాలను

మిగతా 2లో

## పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను
# వేధించిన వైసీపీ



2లో

- గత ప్రభుత్వ పెండింగ్ బకాయిలైన రూ.13.05 కోట్లను అధికారంలోకి రాగానే చెల్లించాం
- వైసీపీ హయాంలో మత్స్యకారులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారు
- విశాఖ తీరంలో గల్లంతైన మత్స్యకారుల కోసం యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాం

అమరావతి, జూలై 9:లి మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు.

## చైనాలో ఘోర అగ్నిప్రమాదం..

### షూ ఫ్యాక్టరీలో 28 మంది సజీవ దహనం



- చైనాలోని ఫుజియాన్ ప్రావిన్స్‌లో ఘోర అగ్నిప్రమాదం
- షూ ఫ్యాక్టరీలో చెలరేగిన మంటల్లో 28 మంది కార్మికులు మృతి
- మంటల్లో మరికొందరు చిక్కుకున్నట్లు అనుమానం
- ఘటనపై విచారణకు ఆదేశించిన అధ్యక్షుడు జీ జిన్‌పింగ్

చైనాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఆగ్నేయ చైనాలోని ఫుజియాన్ ప్రావిన్స్‌లో గల ఒక షూ ఫ్యాక్టరీలో గురువారం భారీ మంటలు చెలరేగడంతో 28 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. భవనంలో మరికొందరు చిక్కుకుని ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. షూ రాజధానిగా పిలిచే జిన్‌జియాంగ్ నగరంలోని హుయిటెంగ్ షూస్ ఫ్యాక్టరీలో ఈ విషాదం చోటుచేసుకుంది. బహుళ అంతస్తుల భవనంలో



ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగలు అలుముకున్నాయి. భవనం పైకప్పుపై చిక్కుకున్న కొందరు కార్మికులు ప్రాణరక్షణ కోసం ఆర్తనాదాలు చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే సుమారు 200 మంది అగ్నిమాపక సిబ్బంది 35 అగ్నిమాపక యంత్రాలతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

మిగతా 2లో



## బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ. 1,400 కోట్లపై విచారణ జరిపించాలి

- బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న నిధులు స్వచ్ఛమైనవి కావన్న కవిత
- ఆ డబ్బులు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చాయని ఆరోపణ
- ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలో చేరనని వ్యాఖ్య

బీఆర్ఎస్ పార్టీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 1,400 కోట్ల నిధులు స్వచ్ఛమైనవి కావని అన్నారు. అవన్నీ క్విడ్ ప్రోకో ద్వారా వచ్చినవేనని ఆరోపించారు. ఆ నిధులపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, ఆ డబ్బును తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు పంచాలి అని డిమాండ్ చేశారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ

మిగతాది 2లో



2

## ఎస్పీకి వినతిపత్రం ఇవ్వడానికి కూడా మేము నారా లోకేశ్ అనుమతి తీసుకోవాలా?

- ఉండవల్లి ఘటనపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన అంబటి
- ఎస్పీ అందుబాటులో లేరని సిబ్బంది

## హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహణ నా కల: సీఎం

- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, వెబ్‌సైట్ ప్రారంభం
- కొత్త క్రీడా పాలసీతో క్రీడారంగానికి ప్రోత్సాహం
- గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో క్రీడలు వెనుకబడ్డాయని వ్యాఖ్య
- నవంబర్‌లో ఖేలో ఇండియా గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ



2

హైదరాబాద్ వేదికగా ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించడమే తన వ్యక్తిగత కల అని

## పోక్సో కేసు: బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్



2లో

- దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని హైకోర్టు ఆదేశం
- 45 రోజులకు పైగా జైల్లో ఉన్న బండి భగీరథ్
- త్వరలో చార్జిషీట్ దాఖలు చేయనున్న పోలీసులు

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పోక్సో చట్టం కింద నమోదైన కేసులో అతడికి గురువారం షరతులతో

## నాణ్యమైన వైద్య విద్య బోధనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

### వైద్య విద్యార్థుల హాజరును ఆన్ లైన్ ద్వారా పర్యవేక్షించాలి



- రాష్ట్రంలోని 5 వైద్య కళాశాలలు టాప్ 100లో ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి.
- ప్రొఫెసర్ల కొరత తీర్చేందుకు పదవీ విరమణ వయసు పెంచే విషయాన్ని పరిశీలిస్తాం
- 2026-27 రెండో త్రైమాసికంలో బడ్జెటు, కేంద్ర సాయం వినియోగం 50%కు చేరాలి
- వైద్య విద్య నాణ్యత, బడ్జెటు వినియోగంపై మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సుదీర్ఘ సమీక్ష

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అతి కీలకమైన ప్రొఫెసర్ల పోస్టుల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉండడంతో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు పెంపును పరిశీలించాల్సిన అవసరం ఏర్పడిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జాతీయ వైద్య సంఘం (ఎన్ఎంసీ) ప్రమాణాల మేరకు ఒక ప్రొఫెసర్ పోస్టుకు మూడు పీజీ సీట్లను కేటాయించడం జరుగుతోంది. ప్రైవేటు వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు 70 సంవత్సరాలుగా ఉండడంతో ప్రొఫెసర్ల లభ్యత పెరిగి పీజీ సీట్లు ఎక్కువగా పొందడం జరుగుతోంది. రాష్ట్రంలోని

మిగతాది 2లో

# నాణ్యమైన వైద్య విద్య బోధనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

17 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో దాదాపు 800 ప్రొఫెసర్ల పోస్టులకుగాను 200 ఖాళీగా ఉంటుండడంతో దీని ప్రభావం వైద్య విద్య ప్రమాణాలపై పడడంతోపాటు పీజీ సీట్లను కోల్పోయే పరిస్థితి ఎదురవుతోంది. మరీ ముఖ్యంగా 16 సూపర్ స్పెషాల్టీ విభాగాల్లో 159 ప్రొఫెసర్ల పోస్టులకుగాను 106 (66%) ఖాళీలు ఉండడంపై మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. నిబంధనల ప్రకారం పదోన్నతుల ద్వారా ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. వివిధ విభాగాల్లో పదోన్నతికి అర్హులైన వారు లేకపోవడంతో ఖాళీలు పేరుకుపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు పెంపు అంశాన్ని ప్రభుత్వం పరిశీలించేందుకు సమగ్ర ప్రతిపాదనను రూపొందించాలని డీంఎఈ డాక్టర్ విష్ణువర్ధన్ ను మంత్రి శ్రీ సత్యకుమార్ గురువారంనాడు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో బడ్జెట్, కేంద్ర సాయం వినియోగశీ తీరుపై ఉన్నతాధికారులతో సమగ్రంగా మూడు గంటలకుపైగా మంత్రి సమీక్షించారు.

**నాణ్యమైన వైద్య విద్య అతి కీలకం.**

ప్రజల ఆరోగ్య సంరక్షణకు అతి కీలకమైన నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సమర్థులైన వైద్యుల అవసరం ఉన్నందున రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య విద్య అందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎన్ఎంసీ ప్రమాణాల మేరకు అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలని మంత్రి స్పష్టంచేశారు. ఈ అంశానికి సంబంధించి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన ఆరోగ్య విశ్వవిద్యాలయం అధికారులు కొంతమేరకు కఠినంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలల్లో అవసరాల మేరకు బోధన వసతులు లేకున్నా ఎక్కువ సీట్లు పొందుతున్న విషయం తమ దృష్టికొచ్చిందని, ఈ అంశాన్ని నిశితంగా పరిశీలించి, ఎన్ఎంసీ నిబంధనల మేరకు అన్ని వసతులు ఉండేలా చూడాలని మంత్రి స్పష్టంచేశారు. ఆకస్మిక తనిఖీల ద్వారా ఆయా కళాశాలల్లో లోపాలను గుర్తించి తగు సవరణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విశ్వవిద్యాలయం అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ అంశంపై తనకు క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని కనీసం ఐదు పూర్వ ప్రభుత్వ వైద్య కళాశాలలు బోధనపరంగా తొలి వంద జాబితాలో స్థానం పొందేలా చేయాలని అధికారులకు సూచించారు
గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అదనంగా 230 ఎంబీబీఎస్, 250 పీజీ సీట్లలో ప్రవేశాలు కల్పించినట్లు విశ్వవిద్యాలయం అధికారులు మంత్రికి తెలిపారు.

**విద్యార్థుల హాజరు విషయంలో రాజీ పడొద్దు**

ఎన్ఎంసీ నిబందనల ప్రకారం 75% హాజరు ఉన్న వైద్య విద్యార్థులు మాత్రమే వార్షిక పరీక్షలకు అర్హులని, ఈ విషయంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని మంత్రి స్పష్టంచేశారు. విద్యార్థుల హాజరు నమోదుకు ప్రస్తుతం అమలవుతున్న వ్యవస్థపై మంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. విద్యార్థుల హాజరును ఆన్ లైన్ ద్వారా నమోదుచేసే వ్యవస్థను వెంటనే ప్రవేశపెట్టేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వైద్య కళాశాలల్లో 'బెడ్ సైడ్ ఎడ్యుకేషన్' (రోగుల పరిశీలన) ద్వారా వైద్య విద్యార్థులకు బోధించడంలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటోందని విమర్శలు వస్తున్నాయని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వానికి అవకాశం ఇవ్వరాదని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ విశ్వవిద్యాలయం అధికారులకు స్పష్టంచేశారు. వైద్య విద్యార్థుల్లో సేవాభావం, నైతిక విలువలు పెంపొందేలా చూడాలని మంత్రి సూచించారు.

**కేంద్ర సాయం వినియోగం పెరగాలి.**

2026-27 ఆర్థిక సంవత్సరం మొత్తం వార్షిక బడ్జెట్ కేటాయింపు రూ.18,216 కోట్లు కాగా మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో రూ.4,130 కోట్ల వ్యయం (22.72%) జరిగినట్లు సమీక్షా సమావేశంలో ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. ప్రతిపాదిత మొత్తం కేంద్ర సాయం రూ.2,308 కోట్లు కాగా జూన్ వరకు రూ.357 కోట్ల(15.45%)ను వినియోగించినట్లు అదికారులు తెలిపారు. మొత్తం వ్యయం సరళి కొంతమేరకు బాగానే ఉన్నా కేంద్ర సాయాన్ని తక్కువ మోతాదులో వాడుకోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇందుకుగల కారణాలను ఆయన అధికారులతో చర్చించారు. మంజూరైన నిధుల విడుదల, వ్యయానికి సంబంధించి బిల్లుల అప్ లోడిశీగ్ జాప్యంవల్ల బడ్జెటు వినియోగంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. వీటి గురించి ఆర్థిక శాఖ అధికారులతో చర్చించేందుకు సమగ్ర వివరాలను అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అశించిన దానికంటే తక్కువ వ్యయాన్ని చూపించిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరేట్ ఈ విషయం పై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికం (జులై-సెప్టెంబరు) ముగిసే నాటికి అన్ని విభాగాలతో కలిపి మంత్రిత్వ శాఖాపరంగా మొదటి ఆరునెలలకు వార్షిక బడ్జెటు, కేంద్ర సాయానికి సంబందించి, వినియోగాన్ని కనీసం 50% కు పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆయా విభాగాలు, ఏపీఎస్ఎంఐడీసీ మధ్య సమన్వయాన్ని పెంచుకుని, ప్రాధాన్యతలు నిర్ధారించుకుని అమల్లో ఉన్న నిర్మాణాల పనుల్లో వేగాన్ని పెంచి, త్వరగా పూర్తిచేయాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ స్మరణ్ రాజ్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువరన్, ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, ఎన్టీఆర్ ఆరోగ్య, విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను వేధించిన వైసీపీ

నైతిక హక్కు వైసీపీకి లేదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, ఇతర పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లించి బాధిత కుటుంబాలకు న్యాయం చేసిందని తెలిపారు. అలాంటి పరిస్థితులు సృష్టించిన జగన్ ఇప్పుడు మత్స్యకారుల గురించి మాట్లాడటం, తన సొంత పత్రికలో తప్పుడు రాతలు రాయించడం విడ్డూరంగా ఉందని, విమర్శలు చేసే ముందు తన ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. మత్స్యకారుల సంక్షేమం పేరుతో ప్రచారం చేసుకున్న మాజీ సియం జగన్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న 63 ఎక్స్‌గ్రేషియా క్లెయిమ్‌లకు సంబంధించిన రూ.3.15 కోట్లను 2024 జూలై 8న విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేశామని చెప్పారు. అలాగే ప్రభుత్వం లో పెండింగ్‌లో ఉన్న రూ.9.90 కోట్ల డీజిల్ (ఆయిల్) సబ్సిడీ బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2024 జూన్ నెలలో విడుదల చేసి మత్స్యకారులకు అందించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటూ తగిన న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం లాగా ఎటువంటి వైఫల్యాలు లేకుండా వారికి సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.
ఇటీవల విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన విస్తృత గాలింపు చర్యలు చేపట్టిందన్నారు. భారత కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్టు అథారిటీతో పాటు సంబంధిత అన్ని సంస్థల సమన్వయంతో నిరంతర గాలింపు కొనసాగించామని తెలిపారు. మత్స్యకారులు గల్లంతైన సమాచారం ప్రభుత్వానికి ఆలస్యంగా అందినప్పటికీ విషయం తెలిసిన వెంటనే యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అత్యవసర చర్యలు ప్రారంభించామని చెప్పారు. అలాగే సాంకేతిక లోపం కారణంగా ఒడిశా తీరానికి సమీపంలో సముద్ర మధ్యలో చిక్కుకుపోయిన 10 మంది ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులను ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించి సురక్షితంగా రక్షించిందని మంత్రి తెలిపారు. ఒడిశా ప్రభుత్వ అధికారులతో నేరుగా సమన్వయం చేసి సంబంధిత యంత్రాంగాన్ని రంగంలోకి దింపడం ద్వారా మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడమే కాకుండా, వారికి అవసరమైన వైద్య సహాయం అందించి అనంతరం క్షేమంగా విశాఖపట్నానికి తరలించామని వెల్లడించారు. మత్స్యకారుల ప్రాణాల రక్షణ కోసం ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తుంటే, అలాంటి సమయంలో కూడా రెడ్డి ఈ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం బాధాకరమని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. మత్స్యకారులకు భరోసా కల్పించాల్సిన సమయంలో వారిని రెచ్చగొట్టే విధంగా వ్యవహరించటం పూర్తిగా బాధ్యతారాహిత్యమన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని ప్రచారం చేసుకుందని, కానీ క్షేత్రస్థాయిలో ఆ సాయం సకాలంలో అందక బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడ్డాయని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో సముద్ర వేటకు వెళ్లి ఎంతమంది మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారనే విషయంపై ఇప్పటివరకు ఒక అధికారిక శ్వేతపత్రం కూడా విడుదల చేయలేదని మంత్రి ప్రశ్నించారు. మత్స్యకారుల ఓట్ల కోసం 'భరోసా' పేరుతో ప్రచారం చేసిన గత పాలకులు వేటలో మరణించిన మత్స్యకారుల ఖచ్చితమైన సంఖ్యను ప్రజలకు ఎందుకు వెల్లడించలేదని నిలదీశారు. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ఇస్తామని వైసీపీ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, వచ్చిన క్లెయిమ్‌లలో అనేక దరఖాస్తులను బడ్జెట్ లేదనే కారణంతో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచిందని మంత్రి విమర్శించారు. మొదటి రెండేళ్లలో వచ్చిన 116 క్లెయిమ్‌లలో 52 క్లెయిమ్‌లను సుదీర్ఘకాలం పరిష్కరించకుండా వదిలేసిన విషయాన్ని గుర్తు చేశారు. సముద్ర తీర ప్రాంతాల్లో కనీస భద్రతా చర్యలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రి ఆరోపించారు. రిప్ కరెంట్లు, పాత బోట్ల కారణంగా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ, వాటి పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించలేదన్నారు. మరణాల సంఖ్య బయటపడితే ప్రభుత్వ వైఫల్యం బహిర్గతమవుతుందనే భయంతో అధికారిక సమాచారాన్ని ప్రజల ముందుకు తీసుకురాలేదని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. మత్స్యకారుల కష్టాలను రాజకీయ ప్రచారానికి మాత్రమే పరిమితం చేసిన వైసీపీ ప్రభుత్వం, వారి సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం మాటలకే పరిమితం కాకుండా మత్స్యకార కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరే నిర్ణయాలు తీసుకుంటూ వారి సంక్షేమానికి అండగా నిలుస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# మీ ఆస్తి.. మీ అధికారం

అంతేకాకుండా నవాబుల పాలన నుంచీ సుదీర్ఘంగా ఉన్న భూ సమస్యలను కూడా పరిష్కరించాం. పేద రైతుల కష్టాలను గుర్తించి భూములపై పన్నును రద్దు చేసిన మహానీయుడు ఎన్టీఆర్. అదే స్ఫూర్తితో 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70,605 పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసి, ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే నా లక్ష్యం." అని చంద్రబాబు అన్నారు. సంతృప్తి స్థాయిలో నంద్యాల జిల్లా రాష్ట్రంలో 16వ స్థానంలో ఉందని, మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని చంద్రబాబు కలెక్టర్ రాజకుమారికి దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా కొలిమిగుండ్లలో జలధార- జలహారతి అతి తక్కువ రోజుల్లోనే 1,700 ఎకరాలకు సాగునీరు అందేలా చేసిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని అభినందించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... సీమలో గొడ్డలి పార్టీ రక్త చరిత్ర "గత ఐదేళ్లలో గొడ్డలి పార్టీ రాయలసీమలో రక్త చరిత్ర రచించింది. సొంత బాబాయిని హత్య చేసి నాపై తప్పుడు ప్రచారం చేశారు. గంజాయి, రౌడీలు, గూండాలను ప్రోత్సహించే దిశగా గొడ్డలి పార్టీ వ్యవహరించింది. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం రాయలసీమలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఒకప్పుడు రాయల సీమ అంటే కరువు. కానీ ఇప్పుడు రతనాల సీమగా మారుతోంది. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, డిఫెన్సు ఫైటర్ జెట్ ప్లాంట్ ఏర్పాటు అవుతున్నాయి. భవిష్యత్‌లో సీమలో తయారైన ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌లు దేశమంతా తిరుగుతాయి"

**ఓట్ల కోసమే తండ్రి సమాధికి పూజలు**

"ఓట్ల కోసమే తండ్రి సమాధికి జగన్ పూజలు చేస్తున్నారు. బతికి ఉన్న తల్లికి, చెల్లికి ఆస్తి ఇవ్వకుండా క్షోభ పెడుతున్నారు. ఇలాంటి వ్యక్తులు సమాజానికి అవసరమా? తల్లికి గౌరవం ఇవ్వని వ్యక్తులు ఎందుకు? గతంలో రాయలసీమ ఎత్తిపోతల ప?థకాన్ని అనుమతులు లేకుండా చేపట్టడం వల్ల గ్రీన్ ట్రైబ్యునల్ రద్దు చేసింది. అందుకు నాపై నిందలు వేశారు. తిరుపతి జిల్లాలో శెట్టిపల్లి, గుంటూరులోని వట్టి చెరుకూరు, చిత్తురు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించాం. పేద ల సంక్షేమం.. అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని చంద్రబాబు తెలిపారు. రాబోయే రోజుల్లో రాయలసీమ రతనాల సీమగా మారడంతో పాటు రైజింగ్ సీమగా తయారవుతుందన్నారు.
కుప్పం'లో నా పనితీరుపైనా ప్రజాభిప్రాయం కోరా: చంద్రబాబు "కార్యకర్తలే టీడీపీకి బలం. పార్టీకి వారు మూలస్తంభాలు. పార్టీలో చురుకైన కార్యకర్తలు ఉండటం వల్లే మళ్లీ మనం అధికారంలోకి వచ్చాం. వారందరికీ అండగా ఉంటా. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాను." అని చంద్రబాబు అన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలోని యూనిట్, క్లస్టర్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కుప్పంలో మూడు రోజుల తన పర్యటన గురించి చెబుతూ.. ఎమ్మెల్యేగా తన పనితీరుపైనా అక్కడ ప్రజాభిప్రాయం కోరారని తెలిపారు. "కార్యకర్తలు విబేధాలు పెట్టుకోకుండా సమైక్యంగా ఉండాలి. వారికి నాయకులు అందుబాటులో ఉండాలి. పనిచేసే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తాను." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే గౌరు చరిత, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిలు పాల్గొన్నారు. బీసీ జనార్దన్‌రెడ్డి మంత్రిగా చక్కగా విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు.

# చైనాలో ఘోర అగ్నిప్రమాదం...

షా తయారీలో వినియోగించే మండే స్వభావం కలిగిన ముడి పదార్థాల వల్లే మంటలు వేగంగా వ్యాపించినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ దుర్ఘటనపై చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదొక భారీ ప్రాణ నష్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేయాలని, బాధితుల కుటుంబాలకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## పోక్సో కేసు: బండి భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్

అతడికి గురువారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా భగీరథ్‌ను హైకోర్టు ఆదేశించింది. ఒక మైనర్ బాలికకు సంబంధించిన ఉదంతంలో మే 8వ తేదీన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైంది. ఈ కేసులో మే 16న పోలీసులు అతడిని అరెస్ట్ చేయగా, అప్పటి నుంచి చర్లపల్లి జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు. దాదాపు 45 రోజులుగా అతడు జైలులోనే ఉంటున్నాడు. బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా భగీరథ్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, నిందితుడు విద్యార్థి అని, జైలులో ఉండటం వల్ల చదువు నష్టపోతున్నాడని కోర్టుకు విన్నవించారు. అయితే, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెయిల్‌ను వ్యతిరేకించారు. దర్యాప్తు కీలక దశలో ఉందని, నిందితుడిని విడుదల చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కె. సుజన భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేశారు. కాగా, తన బీబీఏ పరీక్షలకు హాజరయ్యేందుకు భగీరథ్‌కు గతంలో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

## బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ. 1,400 కోట్లపై విచారణ జరిపించాలి: కవిత

మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో చేరే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా చేపట్టిన 'సింగరేణి బాయి బాట' కార్యక్రమంలో భాగంగా తాను క్షేత్రస్థాయిలో కార్మికులతో మమేకమవుతున్నట్లు కవిత తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు, చెల్లించాల్సిన బకాయిల కారణంగా సింగరేణి సంస్థపై పెను భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సంస్థ ఎంతటి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందంటే... కనీసం కార్మికులకు అవసరమైన పనిముట్లు (మైనింగ్ పరికరాలు) కూడా కొనలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. "ఇక్కడ అధికారులకు ఓ రూల్... రాత్రింబవళ్లు కష్టపడే కార్మికులకు మరో రూల్‌లా యాజమాన్యం వ్యవహరిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ వైఖరి వల్ల తెలంగాణ హక్కుగా ఉన్న బొగ్గు బ్లాక్‌లు ప్రైవేట్‌పరం అవుతున్నాయని కవిత విమర్శించారు. తెలంగాణ రాకముందు సింగరేణిలో 62 వేల మంది రెగ్యులర్ కార్మికులు ఉండగా, నేడు ఆ సంఖ్య 38 వేలకు పడిపోయిందని గుర్తుచేశారు. కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. "కార్మికుల వారసత్వ (డిపెండెంట్) ఉద్యోగాల కోసం నెలలో కనీసం రెండు సార్లు మెడికల్ బోర్డ్ నిర్వహించాలి. ఒకవేళ ప్రభుత్వం, యాజమాన్యం డిపెండెంట్ ఉద్యోగాలపై స్పష్టత ఇవ్వకపోతే.. ఈనెల 20 నుంచి రామగుండం వేదికగా నిరవధిక దీక్ష చేపడతాం" అని స్పష్టం చేశారు.


## హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహణ నా కల: సీఎం




తన వ్యక్తిగత కల అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. క్రీడా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్?లోని గచ్చిబౌలిలో 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ'తో పాటు గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో కలిసి యూనివర్సిటీ లోగో, వెబ్‌సైట్‌ను ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌ను తిరిగి ఒక ప్రధాన క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే ప్రస్థానంలో ఇదొక కీలక ముందడుగు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 1990 నుంచి 2004 మధ్య కాలంలో హైదరాబాద్ అనేక జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదికగా నిలిచిందని, అయితే గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో అటువంటి మెగా ఈవెంట్లు జరగకపోవడంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. 'తెలంగాణవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో నూతన క్రీడా విధానాన్ని రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగానే వచ్చే నవంబర్‌లో 'ఖేలో ఇండియా' గేమ్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. అపారమైన జనాభా కలిగిన భారతదేశం ఒలింపిక్ పతకాల సాధనలో వెనుకబడి ఉండటంపై రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల విధానపరమైన లోపాలే ఇందుకు ప్రధాన కారణమని ఆయన విమర్శించారు. చిన్న వయసులోనే ప్రతిభావంతులను గుర్తించి, వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఉపాధికి, ఉజ్వల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. 2036 ఒలింపిక్స్‌కు హైదరాబాద్ తరపున బిడ్ దాఖలు చేయాలని లేదా భారత్‌కు ఆ అవకాశం దక్కితే కనీసం కొన్ని క్రీడా విభాగాలనైనా ఇక్కడ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగానే గచ్చిబౌలి స్టేడియాల ఆధునికీకరణ, నూతన స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి నిర్మాణాత్మక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## ఎస్పీకి వినతిపత్రం ఇవ్వడానికి కూడా మేము నారా లోకేశ్ అనుమతి తీసుకోవాలా?

ఉండవల్లి ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసేందుకు వెళితే ఆయన లేరని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తెలిపారు. ముందుగా అపాయింట్‌మెంట్ ఇచ్చి కూడా తీరా అక్కడికి వెళ్లాక ఆయన అందుబాటులో లేరని చెప్పారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉండవల్లి ఘటనలో విధుల్లో ఉన్న ఒక పోలీస్ కానిస్టేబుల్ తలకు ఏకంగా 14 కుట్లు పడేలా తీవ్ర గాయమైందని, అంత జరిగినా పోలీసులు ఎందుకు కేసు పెట్టడం లేదని అంబటి ప్రశ్నించారు. అక్కడ రాయి విసిరిన వ్యక్తి పేరు 'కిరణ్' అనే విషయం పోలీసులకు స్పష్టంగా తెలిసినప్పటికీ... నిందితుడిని ఇప్పటివరకు గుర్తించలేదంటూ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఉండవల్లిలో తమ పార్టీ శ్రేణులపైనే ప్రత్యర్థులు దాడికి తెగబడ్డారని, కానీ పోలీసులు మాత్రం అన్యాయంగా తమపైనే రివర్స్ కేసులు పెట్టారని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులే స్వయంగా నిబంధనలను ఉల్లంఘిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం ఇవ్వడానికి కూడా తాము మంత్రి నారా లోకేశ్ అనుమతి తీసుకోవాలా? అని అంబటి నిలదీశారు. ముందస్తు అపాయింట్‌మెంట్ తీసుకుని వెళ్లినా ఎస్పీ అందుబాటులో లేకుండా పోయారని.. చివరకు ఏఎస్పీకి వినతిపత్రం ఇవ్వాలని పోలీసులు సూచించారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.



# ఆలయ పునర్నిర్మాణ

## పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం యు.బొల్లవరం గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. గురువారం అర్చకులు మంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ జరిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గడువులోగా సర్వే పూర్తి చేయాలి.

- డిజిటైజేషన్‌ను వందశాతం పూర్తి చేయాలి.
- నోడల్ అధికారి ఏసీపీ నరసింహమూర్తి.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను గడువులోగా వందశాతం పూర్తి చేయాలని నోడల్ అధికారి, ఏసీపీ నరసింహమూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నంద్యాల పట్టణంలోని దేవనగర్ పరిధిలోని 26, 27 వార్డుల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలతో మాట్లాడిన ఏసీపీ నరసింహమూర్తి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు వివరాలను నిబంధనలకు అనుగుణంగా నమోదు చేయాలని సూచించారు. డిజిటైజేషన్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పారదర్శకంగా, వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, బీఎల్‌వోలకు సహకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.
అనంతరం సచివాలయ కార్యాలయంలో డిజిటైజేషన్, సర్వే పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియను వందశాతం పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి సర్వేను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# ఎస్ఐఆర్‌కు అదనపు డెస్కులు.

-ప్రతి సచివాలయంలో ఎన్ఎస్ఎస్ సభ్యుల సేవలు.
-డిజిటైజేషన్ వేగవంతం చేయాలని కమిషనర్ బి. శేషన్న ఆదేశం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయడానికి నంద్యాల మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టిందని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.
ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటర్ల నమోదు, దరఖాస్తుల స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడం కోసం పట్టణంలోని ప్రతి సచివాలయం వద్ద అదనపు డెస్కులను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. అలాగే రామకృష్ణారెడ్డి కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ సభ్యులను ప్రతి సచివాలయంలో నియమించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ బి. శేషన్న ఆదేశించారు. డిజిటైజేషన్ పనులను రోజువారీగా సమీక్షిస్తూ నిర్దేశించిన గడువులోపు వంద శాతం పూర్తి చేసి సంబంధిత నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు సులభంగా సేవలు అందించడం, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయడమే మున్సిపాలిటీ లక్ష్యమని కమిషనర్ బి. శేషన్న తెలిపారు. అధికారులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఏళ్ల నిరీక్షణకు తెర

## ఎట్టకేలకు రాయచోటి గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం




నందవరం పల్లె వెలుగు జులై 9 నందవరం మండలంలో రాయచోటి గ్రామానికి గత కొన్నేళ్లుగా ఆర్టీసీ బస్సు సర్వీసు లేదు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి ఇటీవల అధికారులతో మాట్లాడి రాయచోటి గ్రామానికి బస్సు సర్వీసు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అబ్బాసాని రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డికి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని, గ్రామంలో ఇప్పటికే తాగునీటి పైప్ లైన్ తో పాటు వీధిలైట్ల ఏర్పాటు, స్మశానంలో చెట్ల తొలగింపు, సిసి రోడ్ల నిర్మాణం, బోర్లు ఏర్పాటు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి మా గ్రామ ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ బస్సు సర్వీసును విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు, రైతులు మహిళలు ఇలా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల టెక్కె జగన్ ఐటిఐ కాలేజీ వద్ద మురుగునీటి

## సమస్యపై స్పందించిన టిడిపి నేత ఫయాజ్.

తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని టెక్క జగన్ ఐటిఐ కాలేజీ సమీపంలో రోడ్డుపై మురుగునీరు నిలిచిపోయి ప్రవహిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై సమాచారం అందుకున్న స్థానిక వార్డు ఇంచార్జి మధు సాయి, వెంటనే టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయమై స్పందించిన ఎన్ఎండి ఫయాజ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. రోడ్డుపై మురుగునీరు చేరడం వల్ల ప్రజల రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా, దుర్వాసనతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం మరియు సౌకర్యాల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులకు ఫోన్ ద్వారా ఈ సమస్యను వివరించి ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసి, మురుగునీటి సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కామిని మల్లికార్జున, జగన్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సోలార్ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేయాలి

- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వహిస్తే బ్లాక్‌లిస్ట్‌లో పెడతాం..
- విద్యుత్ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల గృహాలపై సోలార్ యూనిట్ల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇళ్లపై సోలార్ ఇన్‌స్టాలేషన్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 'పీఎం సూర్య ఘర్', 'పీఎం కుసుమ్' పథకాల పురోగతిపై విద్యుత్ శాఖ అధికారులు, సోలార్ వెండర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

**లక్ష్యానికి అనుగుణంగా పనులు జరగాలి**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సోలార్ ప్రాజెక్టుల కోసం మొత్తం 6,882 మంది లబ్ధిదారులను వెండర్లు ఎంపిక చేసి నమోదు చేసుకోగా, ఇప్పటివరకు 3,567 గృహాలపై మాత్రమే సోలార్ వ్యవస్థల సంస్థాపన పూర్తయిందని తెలిపారు. మరో 1,405 ఇన్‌స్టాలేషన్లు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన 1,910 మంది లబ్ధిదారులకు సంబంధించి బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు, పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకుల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల జాబితాను వెంటనే సమర్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో రుణాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

**ఈ నెలాఖరుకల్లా 50% పనులు పూర్తి కాకుంటే బ్లాక్‌లిస్ట్!**

ఖూూ మోడల్ కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా ఏర్పాటు చేస్తున్న సోలార్ యూనిట్ల పనులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేపడుతున్న ముగ్గురు కాంట్రాక్టర్ల పనితీరును సమీక్షించిన ఆమె.. కర్నూలు, ఆదోని ప్రాంతాల్లో పనుల పురోగతి ఆశించిన స్థాయిలో లేదని మండిపడ్డారు. ఈ నెలాఖరు నాటికి కనీసం 50 శాతం పనులు పూర్తి చేయకపోతే సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడమే కాకుండా, ఆ పనులను వేరే సంస్థలకు అప్పగించేలా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

**డిసెంబర్ లోపు 'పీఎం కుసుమ్' పనులు పూర్తి కావాలి**

పీఎం కుసుమ్ (గావీ-ఖఖూఖవీ) పనులను సైతం నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేయకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ (జఖీూ) నిధులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, డిసెంబర్ నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.
ఈ సమీక్షా సమావేశంలో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, విద్యుత్ శాఖ ఈఈలు, సోలార్ వెండర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగులో శాస్త్రీయ విధానాలపై రైతులకు అవగాహన.

నందికొట్కూరు, జూలై 9: నందికొట్కూరు మండల పరిధిలో ని కొల్లబాపురం గ్రామంలో గురువారం ఆత్మా (ఏ. టీ. యం. ఏ )ఆధ్వర్యంలో ఎస్టీ రైతులకు పూర్వాభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులు అనుసరించాల్సిన సాగు విధానాలు, పంటల యాజమాన్య పద్ధతులు, ఎరువుల సమతుల్య వినియోగం, నీటి నిర్వహణ తదితర అంశాలపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. గిరీష్ రైతులకు వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. పదవీ విరమణ పొందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నరసింహారావు ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. టెక్నికల్ వ్యవసాయ అధికారి పనీశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పి. షేక్షావలి పంటల నిర్వహణ, ఎరువుల వినియోగంపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, పలువురు రైతులు పాల్గొని నిపుణుల సూచనలను ఆసక్తిగా తెలుసుకున్నారు.



# దళితుల సమస్యలు పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలం.




**● రాష్ట్రంలో రైతులను కూలీలుగా మార్చే కుట్ర కు తెర లేపిన కూటమి ప్రభుత్వం.. ● రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి. ● దళిత సమస్యలపై సామజిక శంఖారావం ప్రజాసంఘాలు పిలుపు. ● ఈ నెల 16 నుండి దళిత వాడల బాటకు ప్రజా సంఘాలు శ్రీకారం.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివాసిత దళిత ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ఉధృత పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి ప్రజాసంఘాల నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 16 నుండి ఆగస్టు 24 వరకు దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం, కే వి పి ఎస్, సీఐటీయూ, డి వై ఎఫ్ ఐ, మహిళా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా దళిత వాడల బాటకు ప్రజా సంఘాలు శ్రీకారం చుట్టాయి. అందులో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలోని నరసింహయ్య భవన్ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వి. ఏసు రత్నం అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిధిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా నేటికీ దళితుల సమస్యల పరిష్కారంలో పాలకులు చిత్త శుద్ధితో పని చేయడం లేదని విమర్శించారు. దళితులు చనిపోతే వారికి అంతక్రియలు జరుపుకోవడానికి స్మశాన వాటికలు లేకపోవడం దురదృష్టకారమ్మన్నారు. ఒకవైపు భారత్ వెలిగిపోతుందని చెప్పుకొనే పాలకులకు దళితుల సమస్యలు కనపడక పోవడం విచారకరమన్నారు. దళితుల సంక్షేమం కోసం ముందుంటామని చెప్పుకునే పాలక పార్టీలు వారి సామజిక సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందరన్నారు. మతం పేరుతో మైనార్టీలపైన దాడులు జరిగితే కమ్యూనిస్టు లు తప్ప ఎవ్వరు మాట్లాడటం లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, కే వి పి ఎస్ సీఐటీయూ డి వై ఎఫ్ ఐ ల ఆధ్వర్యంలో దళితుల సమస్యలపై పోరాటానికి పిలుపునిచందన్నారు. సామజిక శంఖారావం పేరుతో దళిత వాడల్లో సమస్యల పై అధ్యయనం చేయాలని ప్రజా సంఘాల నాయకులకు,శ్రేణులకు పిలుపు నిచ్చారు. దళితుల స్మశాన వాటిక ల కోసం వచ్చిన జీవో లను మరుగున పెడుతున్నారని ఆయన విమర్శించారు.

**రాష్టంలో రైతులను కూలీలుగా మార్చే కుట్ర**

పట్టాదారు పాసు బుక్ ల పంపిణీకి సీఎం రావడం ఆశ్చర్యన్ని కలిగిస్తుందన్నారు. మీ భూమి.. మీ హక్కు పేరుతో రాష్టంలో రైతుల భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. రాష్టానికి 11 వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రచారం చేస్తూనే అదే సమయంలో భూములను లాకొంటూ రైతులను కూలీలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్టానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి,ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి, పరిశ్రమలు వచ్చాయన్నది శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్టుబడి దారులు, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఆయన విమర్శించారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారితే రిజర్వేషన్లు ఉండవని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం దళిత వర్గాల అభివృద్ధికి గొడ్డలి పెట్టుగా అభివర్ణించారు. సుప్రీం కోర్ట్ తీర్పు నిర్ణయం పై కేంద్ర ప్రభుత్వం ఫీల్ వేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత సామాజిక వర్గాలను మోసం చేస్తూ వారిని రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప వారి హక్కులను కాపాడటంలోనూ, సమస్యలను పరిష్కరించడంలో వైపల్యం చెందారన్నారు. దళితుల సమస్యలపై రాజకీయ అజెండాగా మార్చేలా పాలకులపై వత్తిడి తెచ్చేలా పోరాటాలు చేయాలని ప్రభాకర్ రెడ్డి అన్నారు.

**సర్ ను వ్యతిరేకించాలి ..**

సర్ పేరుతో ఓటర్లను తగ్గించి వున్న ఓట్లను కొని శాశ్వతంగా అధికారంలో ఉండాలని నరేంద్ర మోడీ చూస్తున్నాడని, అందుకు రాష్టంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. సర్ ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ప్రభాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి రాష్టాన్ని నరేంద్ర మోడీకి గ ం ం వ గ ం త్ గా అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు.



**దళితవాడల్లో సమస్యలపై పోరాటాలు ఉధృతం.. డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న**

దళితవాడల్లో సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని .డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న పిలుపునిచ్చారు. అంటరాని తనం వివిధ రూపాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉందని,వివక్షను రూపు మంపడానికి ప్రభుత్వాలు కృషి చేయడం లేదన్నారు. ఆర్ ఎస్ ఎస్, బీజేపీ లు కుల వివక్ష కు ఆజ్యం పోస్తున్నాయాన్నారు. సంస్కృతిక రంగంలో కూడా దళితులపైన కులవివక్ష జరుగుతుందని గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పండుగల సందర్భంగా సంబరాల్లో .దళితులు పాల్గొన కుండా అగ్ర కులాలు తొక్కేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ ఆదేశాలను రాష్టంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు పూర్తిగా మోస్తున్నాడన్నారు. బుసలు కొడుతున్న నాగుల రాష్టంలో, జిల్లాలో వివక్ష కొనసాగుతుందని,. అంబేద్కర్ కుల నిర్ములనకు వ్యతిరేకంగా పోరాడారని, కుల వివక్ష కు వ్యతిరేకంగా సమాజం యావత్ ఏకం కావాలని అప్పుడే వివక్షను రూపు మాపగలమని రామన్న పేర్కొన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళితవాడలకే వినియోగించాలని డిమాండ్ చేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ప్రకారం ప్రతి దళితుడికి 3 ఎకరాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మతం మారితే రిజర్వేషన్లు దళితులకు వర్తించవని న్యాయ స్థానాలు తీర్పులు చెప్పడం బాధాకరమని, మతాలు మారితే కులాలు రూపు మాపలెమని చెప్పారు. ఆర్ ఎస్ ఎస్ భావజాలన్నీ టీడీపీ, జన సేనలు మోస్తున్నాయని విమర్దించారు. ప్రశ్నించే వారి గొంతుక నొక్కే చర్యలు రాష్టంలో జరుగుతున్నాయని అందులో భాగంగానే ప్రశ్న రావణ్ పై ఉపా చట్టం ప్రయోగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టంలో దళితుల కు కనీసం స్మశాన వాటికలు లేవన్నారు. కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఎం. నాగేశ్వరావు, నరసింహ నాయక్, కెవి పి ఎస్ జిల్లా నాయకులు పుల్లా నరసింహ, జిల్లా కార్యదర్శి కే.రంగమ్మ,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహులు డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు శివ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రూపంలో ముంచుకొచ్చిన మృత్యువు

**- యువకుడు మృతి**







బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 9 : విద్యుత్ రూపంలో ఓ నవ యువకుడిని మృత్యువు కబలించింది. దీనితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోగా గ్రామంలో విషాదఛాయలు నెలకొన్న సంఘటన బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్లపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సయ్యద్ షరీఫుద్దీన్ కుమారుడు హుస్సేన్ భాష( 16) నంద్యాలలో ఓ ప్రైవేట్ ఐటిఐ కాలేజీలో చదువుతూ ఉన్నాడు. షరీఫుద్దీన్ తనకున్న రెండు ఎకరాల పొలంలో గత నెల 23వ తేదీన నారుమల్లను పోశాడు. గురువారం నాడు నారు మడిని తడుపుకునేందుకు షరీఫ్ ఉద్దీన్, ఖలీల్ అహ్మదు హాషిన్ తోపాటు కొడుకు హుస్సేన్ భాష కూడా పొలానికి వెళ్ళాడు. స్టార్టర్ ను ఆన్ చేసేందుకు తండ్రి షరీఫుద్దీన్ ముందుకు వెళుతుండగా, తండ్రిని వారించి హుస్సేన్ భాష స్టార్టర్ ను ఆన్ చేసేందుకు వెళ్లాడు. అడప దడపాగా, కురుస్తున్న వర్షాల కారణంగా స్టార్టరు తడిసిపోయి ఉందని అక్కడికి వెళ్లిన వ్యక్తులు చెబుతున్నారు. హుస్సేన్ భాష స్టాటరు ను ఆన్ చేసేందుకు వెళ్లగా విద్యుత్ షాక్ తగిలింది. దీనితో ఎడమ చేయి కాలిపోయి హుస్సేన్ భాష అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతి చెందాడు. ఈ సంఘటన తెలిసిన వెంటనే ఏఎస్ఐ మహబూబ్బాషా, కానిస్టేబుల్ శివలింగం సంఘటన స్థలానికి చేరుకున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**పార్నపల్లెలో విషాదఛాయలు**

హుస్సేన్ భాష విద్యుత్ షాక్ వల్ల మృతి చెందాడని తెలియడంతో పార్నపల్లి గ్రామంలో విషాదఛాయలు అనుముకున్నాయి. తండ్రి షరీఫుద్దీన్ కు మొదటి భార్యకు ముగ్గురు ఆడపిల్లలు సంతానం కాగా, రెండవ భార్యకు హుస్సేన్ భాష ఒకడే సంతానం. తండ్రి తో పాటు పొలం వెళ్లి విగత జీవుడై హుస్సేన్ భాష ఇంటికి రావడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని సాయంత్రం పార్నపల్లి గ్రామానికి తీసుకొని వచ్చారు. విద్యుత్ ప్రమాద సంఘటన ఓ తల్లికి కడుపుకోతను మిగిల్చింది. ఉన్న ఒక్క కొడుకు మృత్యువాత పడటంతో ఆ తండ్రి కూడా పుత్ర శోకంతో తలడిల్లిపోతున్నాడు. వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు

## కోడుమూరు పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



కర్నూల్ కోడుమూరు టౌన్ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే హంద్రీ-నీవా పరిస్థితిని పరిశీలించి జలమండలి అధికారులతో మాట్లాడి, గాజులదిన్నె జీడీపీ నుంచి కోడుమూరుకు త్రాగునీటిని విడుదల చేయాలని ఆదేశించారు. దీనికి అధికారులు వెంటనే చర్యలు తీసుకుని నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కోడుమూరు టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల కారణంగా హంద్రీ-నీవా ద్వారా నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా గాజులదిన్నె నుంచి నీటిని విడుదల చేయిస్తున్నట్లు తెలిపారు. అలాగే కోడుమూరు పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారం కోసం కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లామని తెలిపారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రూ. 38 కోట్ల నిధులను మంజూరు చేశారని, త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించి కోడుమూరు పట్టణ త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ,ఇరిగేషన్ అధికారులు, కోడుమూరు టీడీపీ మండల కన్వీనర్ రామ కృష్ణారెడ్డి, నాయకుకులు రవీంద్ర గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు,బడే సాబ్ గౌడ్ ,బలరాముడు పాల్గొన్నారు.

# కర్నూలు ఎయిర్‌పోర్ట్ భద్రత, అభివృద్ధిపై ఉన్నత స్థాయి సమీక్ష

- విమానాశ్రయ విస్తరణకు భూసేకరణ వేగవంతం
- అత్యవసర వైద్యం, ఫైర్ టెండర్ సదుపాయాలపై సానుకూలత
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డిఆర్ఓ వెంకటనారాయణమ్మ





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఎ విమానాశ్రయ పరిసరాల పర్యావరణ పరిరక్షణ, భద్రతా ప్రమాణాల మెరుగుదల మరియు మౌలిక వసతుల కల్పనపై గురువారం కలెక్టరేట్ సభాభవనంలో 'ఎయిర్‌ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ' ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి (డి.ఆర్.ఓ) వెంకటనారాయణమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో విమానాశ్రయ అభివృద్ధి, రక్షణ చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. భూసేకరణ, వ్యర్థాల నిర్వహణపై విజ్ఞప్తి ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ అధికారులు పలు కీలక అంశాలను డిఆర్ఓ దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజన్ సులువుగా కదిలేందుకు 'క్రాష్ గేట్-10' వద్ద అదనంగా 3 ఎకరాల భూమితో పాటు, విమానాశ్రయ విస్తరణకు సంబంధించి మరో 38.5 ఎకరాల భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అలాగే, డీజీసీఏ (ఇ+జూ) నిబంధనల ప్రకారం వేస్ట్ డిస్పోజల్ యార్డ్ నిర్మాణానికి కేటాయించిన భూమి బదిలీ ప్రక్రియను పూర్తి చేయాలని విన్నవించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం.. విమానాశ్రయ పరిధికి సమీపంలో ఎత్తైన చెట్లు పెంచడం, నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం చట్టవిరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. పరిసరాల్లో జరుగుతున్న ఓపెన్ బ్లాస్టింగ్ వల్ల దుమ్ము చేరి విమానాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని, ఎయిర్‌పోర్ట్ పరిధిలో 'జంగిల్ క్లియరెన్స్' చేపట్టాలని సూచించారు. తక్షణ వైద్యం.. ఫైర్ సదుపాయాలు ప్రయాణికులకు తక్షణ అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక అంబులెన్స్‌ను కేటాయించాలని, ప్రమాదాల నివారణకు జిల్లా అగ్నిమాపక శాఖ నుండి డొమెస్టిక్ ఫైర్ టెండర్ సహకారం అందించాలని అధికారులు కోరారు. డిఆర్ఓ సానుకూల స్పందన: ఎయిర్‌పోర్ట్ ప్రతినిధులు కోరిన అన్ని అంశాలపై డిఆర్ఓ వెంకటనారాయణమ్మ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి, భూసేకరణ ప్రక్రియల వేగవంతానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో కర్నూలు ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎయిర్‌పోర్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఉద్యోగుల డి ఎ బకాయిలు చెల్లించాలి.

**పి ఆర్ సి, ఐ ఆర్ వెంటనే ప్రకటించాలి ఫ్యాప్టో ఆదోని.**




ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆదోని ఇంచార్జి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఉద్యోగ ఉపాధ్యాయులకు పి ఆర్ సి, ఐ ఆర్, డి ఎ బకాయిలు లను వెంటనే చెల్లించాలని కర్నూలు ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్, పి టి ఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్ డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు కల్ల బొల్లి మాటలు చెప్పి ఇపుడు అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికి ఇంతవరకు ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల ఉసెత్తడం లేదని దానికి నిరసనగా ఈ నెల 14 న ఎఫ్ ఏ పి టి ఓ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రభుత్వంనకు తగిన బుద్ధిచెప్పాలని పిలుపు నిచ్చారు ఎందుకంటే ఈ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన వాటినే ఈరోజు ఉపాధ్యాయులు, ఉద్యోగుల కోరుకుంటున్నామని లేని వాటిని కాదని వారు అన్నారు. కాబట్టి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేల్కొని పిఆర్సి కమిషన్ ను నియమించి, ఐ ఆర్ ప్రకటించాలని తెలిపారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయినందువల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులుకు ఆర్థికంగా చాలా నష్టం జరిగిందని వారు వాపోయారు ఈ 14వ తేదిన జరుగు ఎఫ్ ఏ పి పి ఓ ఉద్యమానికి ప్రతి ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయిని కర్నూలు జిల్లా కేంద్రానికి తరలి రావాలని ఎఫ్ ఏ పి డి ఓ కార్యక్రమం ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో ఎఫ్ ఏ పి టి ఓ సభ్యసంఘాల నాయకులు మహాదేవప్ప, నరసయ్య, నాయక్, రాఘవేంద్ర, నాగేష్, వీరచంద్ర యాదవ్, జగదీష్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మురుగు జలపాతం చూడండి.

నంద్యాల బ్యూరో (పల్లె వెలుగు): జులై 9 నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీ






నుంచి బాలాజీ కాంప్లెక్స్ కు వెళ్ళే అడ్డదారిలో మురుగు నీరు జలపాతంలా కనిపిస్తుంది.ఆ ప్రాంతంలో కాల్వల నిర్మాణం సరిగా లేకపోవడం,శానిటేషన్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో రోడ్డు పై మురుగునీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు,విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.కొన్నేళ్లుగా ఆ ప్రాంతంలో కాల్వ నిర్మాణాలు లేకపోవడంతో మురుగునీరు వల్ల సి.సి.రోడ్డు కింద మట్టి లేకపోవడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి.ఆ ప్రాంతంలో కాల్వల నిర్మాణం చేపట్టాలని అప్పటి కౌన్సిలర్ పలుమార్లు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చినా పలితం లేదు.ప్రభుత్వం సచివాలయాలు ఏర్పాటుచేసిన అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పట్టించుకోకపోవడం విశేషం.శానిటేషన్ సిబ్బంది,మేస్త్రి,సచివాలయ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.ఆ ప్రాంతంలో ఐటీఐ,ఒక ప్రవేటు పాఠశాల కు వెళ్ళే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.దగ్గరి రహదారి కావడంతో ప్రజలు ఇటువైపు వెళుతూ మురుగు నీరు ఉన్న వాహనాలతో అలాగే వెళు తున్నారు.మురుగునీరు ఇలా ఉంటే రోగాలు రావా.పట్టణంలో వర్షాకాలం ప్రధాన రహదారుల్లో పూడికలు తీస్తారు.సమస్యలు ఉన్న ప్రాంతంలో మాత్రం పట్టించుకోకపోవడం విశేషం.శానిటేషన్ లో అధికారులు,సిబ్బంది ఉన్నారా లేదా అని ప్రజలు చర్చించుకోవడం విశేషం.

## శుక్రవారం డోన్ ఎంఎల్ఏ కోట్ల బేతంచెర్లకు రాక.



బేతంచెర్ల జులై, 10 గౌరవనీయులు కేంద్ర మాజీ మంత్రివర్యులు, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శుక్రవారం ( 10-07-2026.నే డే ) బేతంచెర్ల మండలానికి విచ్చేయుచున్నారు. బేతంచెర్ల మండలంలో గౌరవనీయులు ఎమ్మెల్యే పర్యటన షెడ్యూలు ఇలా ఉంటుంది శు క్రవారం ఉదయం 10 గంటలకు బుక్కాపురం గ్రామము చేరుకొని బుక్కాపురం గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యురాలు, చల్లా వీరమ్మ, ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది, చల్లా వీరమ్మ టిడిపి సభ్యత్వం తీసుకున్నారు. కనుక టిడిపి సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు మరణించడం వలన, వీరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున " 5 లక్షల రూపాయలు బీమా సౌకర్యం కలదు, గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా వీరమ్మ కుటుంబ సభ్యులకు 5 లక్షల చెక్కును అందజేయడం జరుగుతుంది. ఉదయం 11: 00 గంటలకు బేతంచెర్ల పట్టణము తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు డోన్ నియోజకవర్గం శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో,ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ ( గ్రీవెన్స్) నిర్వహించ నున్నారు. అనంతరం, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలతో, గౌరవ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి చర్చించ నున్నారు.కావున క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జిలు తప్పక హాజరు కాగలరని తెలుగుదేశం పార్టీ కార్యాలయం బేతంచెర్ల వారు ప్రకటన ద్వారా తెలియజేశారు.

# 27 ఏళ్లకే ఏఎంసీ నంగునూర్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్

**యువతకు ఆదర్శంగా నిలుస్తున్న పవన్ కుమార్**




సిద్దిపేట జిల్లా, నంగునూర్ జులై 09 రాజకీయాల్లో రాణించాలంటే డబ్బు, పలుకుబడి, రాజకీయ వారసత్వం తప్పనిసరి, అన్న భావన రోజు రోజుకు బలపడుతున్న,ఈ రోజుల్లో సాధారణ కుటుంబం నుంచి వచ్చిన యువ నాయకుడు , తన సేవా భావంతో ప్రజల మనసును గెలుచుకొని రాష్ట్రంలోనే అతి చిన్న వయసు 27 ఏళ్లకే నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ గా నంగునూరు మండల కేంద్రానికి చెందిన సాదుల పవన్ కుమార్, సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నరు. సాదుల పవన్ కుమార్

**పవన్ పాఠశాల నుంచే నాయకత్వ లక్షణాలు**

సాదుల పవన్ కుమార్ నంగునూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.సి చదివిన పవన్ కుమార్,ఎంఏ సోషలాజీ( సమాజ శాస్త్రం) ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. పవన్ కుమార్, ఎన్.ఎస్.యూ.ఐ యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పనిచేసి పవన్ కుమార్ 2016లో ఎన్. ఎస్ యూ.ఐ కాలేజ్ అధ్యక్షులుగా. 2019లో యూత్ కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ గా 2024 లో యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జనరల్ సెక్రెటరీగా పని చేశారు.వారి తండ్రి సాదుల ఆత్మరాములు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది,ఆయన సిద్దిపేట జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి సాదుల రాణి, కాంగ్రెస్ పార్టీ నుంచి నంగునూర్ సర్పంచ్ గా ఎన్నికైన గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. ప్రస్తుతం యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పవన్ కుమార్ ఉన్నారు. ఉ పా ధ్యా య ు ల ు , వ ు ర ి య ు అధ్యాపకులు,చదువుతోపాటు సమాజంపై బాధ్యత కూడా చెప్పారని గుర్తు చేసుకుంటారు. "చదువుతోనే పేదరికం దూరం చేస్తుందని నమ్ముతారు" విద్యార్థి దశ నుండే యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్న సాదుల పవన్ కుమార్.

**చిన్నప్పటి నుంచే సేవా కార్యక్రమాలు**

సాదుల పవన్ కుమార్, చిన్నప్పటి నుంచే సేవచేసే గుణం కలిగిన యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఎవరికైనా కష్టం వచ్చిందంటే నేను ఉన్నాను. అన్న భావనతో అతనికి సహాయం చేయడం ఆయనకు అలవాటు.

**ఏఎంసీ వైస్ చెర్మన్ సాదుల పవన్ కుమార్ మాటల్లో**

నేటి యువతలో చాలామంది గ్రామాలు విడిచి పట్టణాలకు వెళ్లాలని భావిస్తారు. కానీ పవన్ కుమార్,మాత్రం తన గ్రామానికి సేవ చేయాలని అంకితభావంతో గ్రామ ప్రజల మధ్య ఉండి సేవ చేయాలని తపన కలిగిన యువ నాయకుడు. గ్రామ ప్రజలతో తోడుగా ఉంటే , తనకు నిజమైన ఆనందం ఉందని "ప్రజలే నా బలం బలగం " అని చెబుతున్నారు. గ్రామ అభివృద్ధి కొరకు, సీనియర్ నాయకులను కలుపుకొని పార్టీ కార్యకర్తలను కలుపు కొని ఎంతటి వారినైన సంప్రదించి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని, ముఖ్యంగా రైతుల అభివృద్ధికై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. డబ్బు లేకపోయినా రాజకీయ వారసత్వం లేకపోయినా ప్రజల కోసం నిజాయితీగా పని చేస్తే విజయం సాధించవచ్చు అని, సాదుల పవన్ కుమార్అన్నారు. తన తండ్రి ఆత్మ రాములు ఆశయాలకు అనుగుణంగా అడుగు వేస్తూ పట్టుదలతో ఒక్కొక్క అడుగు వేసుకుంటూ ఏఎంసీ వైస్ చైర్మన్ పదవిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నాను. అని ఈ రోజుల్లో అందరూ డాక్టర్ ఇంజనీరు టీచర్ కావాలనుకుంటారు.కానీ పవన్ మాత్రం ఒక మంచి నాయకుడు కావాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏమన్నా చేయాలంటే నాకు అర్థమైంది. ఏమిటంటే ఒక డాక్టర్ అయితే వారికి ప్రయోజనం, ఒక ఇంజనీర్ విదేశాలకు వెళ్తే తండ్రికి ప్రయోజనం, అదే ఒక టీచర్ అయితే వారికి వారి కుటుంబానికి ప్రయోజనం దాటి చేయటం లేదు. కానీ ఒక రాజకీయం తప్ప మన గ్రామానికి మన మండలానికి మన జిల్లాకు మన రాష్ట్రానికి ఏమన్నా చేయాలంటే విశాలమైన అవకాశాలు విస్తరణ అవకాశాలు ఒక రాజకీయాల్లో మాత్రమే సాధ్యమైతదని నమ్మిన వ్యక్తి పవన్.రాష్ట్రంలో అతి చిన్న వయసులో తనకు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.తనపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి తనను ఎంపిక చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు సహకరించిన పెద్దలకు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఓ మనిషి సంస్కారంతో సమాజాన్ని సంస్కరించు



పల్లె వెలుగు:మనిషికోర్కెలసాధన కొరకువ్యూహాలు ప్రతివ్యూహాలు
పన్నుతుంటాడుఓ మనిషి కక్షతో కాదు కరుణతో మేలుకో నిన్ను పడధోయాలని చూసేశత్రువుకు నీఎదుగుదలే సమాధానం కావాలి
నిన్ను తొక్కేయాలని చూసే కుటిల శక్తుల ముందు నువ్వు నీతి నిజాయితీతో నిలబడు నిన్ను నిందించే వారి నోరు నీసంస్కారం చూసి మూతపడాలి.కుటిల కుట్ర కుతంత్రాల వ్యూహాలను చేధిస్తూనీవు ప్రచండ బానుడివై ఉదయించాలి.నీ పతనాన్ని కోరుకున్న క్రూర శక్తుల ఆటకట్టించాలి సమరశంఖాన్ని పూరించిప్రళయకాల అగ్నివై రగులు
వెన్నుపోటు పొడిచే వారికి
నీ ప్రగతిని అడ్డుకునే శత్రు
మూకలకు కత్తితో కాదు
నీకరుణతో గెలువుపగతో కాదునీప్రతిభతో నిలువు
నిన్ను ద్వేషించే వాడు సైతం
లోలోన నీలా బ్రతకాలని
ఆరాటపడాలినిందలకు వెరువకు విమర్శల కుకుంగకు విజయాల కోటను నిర్మించు స్ఫూర్తి శిఖరమై నిలువునిన్ను ముంచాలని చూసిన
అలలపై ధైర్యంగా రారాజులా
ప్రయాణించు.నీఅడుగుల చప్పుడు
మృత్యు ఘోషై ప్రతిధ్వనించాలి
కుట్రల కారు చీకట్లను చీల్చే
వజ్రాయుధమై కీర్తి శిఖరాగ్రన
నీవిజయకేతనం ఎగరాలి.సవాళ్లు రణ రంగంలో నిన్ను ముంచాలని చూస్తే నువ్వు రౌద్రకార ఉప్పెనవైవారిని ముంచెత్తునిందల రాళ్లను పునాదిగా మార్చుకుంటూ నీసంకల్ప భలంతో కీర్తి శిఖరాలపై
నీజెండా ఎగరేయాలి.కత్తినిపట్టిన వాడు వీరుడు కాలేడు.పగతో రగిలే వాడు విజేత కాలేడు.కత్తితో కాదు నీ కర్తవ్య దీక్షతో గెలువు పగతో కాదు నీ ప్రచండ విక్రమంతో నిలువు నిన్ను ద్వేషించే శత్రువు సైతం నీ తేజస్సు చూసి భయంతో సాగిలపడి శరణు వేడాలినీ పతనమే పరమావధిగా బ్రతికే వారికి నీ నిరంతర ఎదుగుదలే నిత్య నరకం కావాలి.శత్రువుల ముందు శిఖరమై గంభీరంగా నిలబడు నువ్వు జీవించే ఉజ్వలమైన
ప్రతిక్షణం శత్రువుల పాలిట
శాశ్వత శాసనం కావాలి.నిన్నుద్వేషించే వాడు
నీనీడనచేరి తలవంచి నిస్సహాయుడై
శరణువేడాలి.అసూయతో రగిలిపోయే శత్రువుల
ముందు నీ నిశ్శబ్ద సంస్కారమే సమాధానం కావాలి.నువ్వు సమాజ ప్రగతికి పురోగతికి వారధి కావాలి.ఆపదలో ఉన్నవారికి సహాయ హస్తం అందించే పరోపకారమే నీ జీవనశైలి కావాలి.నీ ఎదుగుదలను చూసి పగవారు సైతం పశ్చాత్తాప పడాలి.నువ్వు చూపిన మానవత్వం
వెలుగులో క్రూరత్వం కుటిలత్వం
కుతంత్రాలు కూలిపోవాలి.ఆదరణ ఆత్మీయత అవగాహన సమత మమత మానవీయతతో
సమాజ సంస్కరణ మహోద్యమ
యజ్ఞంలో పౌరులు భాగస్వాములై
భావిభారత భాగ్యోదయానికి
బాటవేయాలి ఓ మనిషి? శత్రువును సైతం మిత్రుడిగా మార్చేలా ఒక గొప్ప సంస్కారశీలివై నువ్వు జీవించి చూపించుఆయుధంతో లొంగదీసుకుంటే శత్రువు తాత్కాలికంగా మాత్రమే లొంగుగుతాడుకానీ నీసంస్కారం క్షమాగుణం నిరుపమానమైన మానవత్వంతో లొంగదీసుకునే శత్రువు శాశ్వతంగా మారిపోతాడు.పగకు ప్రతీకారం పగ కాదు.శత్రువు కూడా పశ్చాత్తాపడేలా
జీవించడమే నిజమైన మానవ విజయం ఓపిక సహనంతో విద్వేషాల అగ్నికీలలుఅంతం చేద్దాం.హింసా రహిత సమాజ నిర్మాణానికి ఉద్యమిద్దాం.నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ కాలమిస్ట్ కరీంనగర్.

# మన భూమా –మన ధీమా

**- ప్రజలకు అందుబాటులో వుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి**
**- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 9 ఆళ్లగడ్డ నియోజక వర్గం లోని ప్రతి గ్రామంలో సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని పి చింతకుంట్లలో మన భూమా - మన ధీమా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చింతకుంట్లలో పర్యటించి, గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై గ్రామస్తులు తెలిపిన సమస్యలను ఓపికగా విన్నారు. వాటి పరిష్కారం కోసం వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ సిఐ నాగరాజారావు మున్సిపల్ అధికారులు బాలస్వామి, సద్దాం, టిడిపి నాయకులు భూమా అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు స్కూల్ కిట్లు పంపిణీ మరిచారు.

ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు



బేతంచెర్ల పల్లెవెలుగు ప్రతినిధి (జులై9):-- బేతంచర్ల మండలంలో ప్రస్తుతం విద్యాసంస్థలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు కానీ విద్యార్థులకు ఇవ్వాల్సినటువంటి విద్యార్థి కిట్లను మరిచారు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్న.ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు . బేతంచర్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందాల్సిన విద్యార్థి కిట్లను బ్యాగ్ ఇంకా పూర్తిస్థాయిలో పంపిణీ కాకపోవడం పై ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు అందులో భాగంగా బేతంచెర్ల మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ నేపథ్యంలో బేతంచెర్ల పట్టణం మరియు గ్రామంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అయినప్పటికి అనేకమంది విద్యార్థులకు స్కూల్ కిట్లు పూర్తిస్థాయిలో అందలేదని గుర్తించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రి సకాలంలో అందకపోవడం వల్ల వారి చదువులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వారు అన్నారు..ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన స్కూల్ కిట్లను అత్యవసరంగా సరఫరా చేసి విద్యార్థులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్,మధు, గౌరీ ఉదయ్, శివ, దేవరాజు, మధుశేఖర్, గోపి. తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రక్షణగా కూటమి ప్రభుత్వం..

# భూ వివాదాల పరిష్కారమే లక్ష్యం

- గత ప్రభుత్వ 'ల్యాండ్ టైటిలింగ్' నల్ల చట్టం రద్దు
- సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫోటోల పిచ్చికి స్వస్తి
- రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ బనగానపల్లెలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రైతుల భూములకు భద్రత కల్పించడమే కాకుండా, భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలో నిర్వహించిన "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ భూరక్షణ చట్టాన్ని (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) రద్దు చేశామని ప్రకటించారు. ప్రజల ఆస్తులను కాజేసేలా, సమస్యలను మరింత జటిలం చేసేలా గత ప్రభుత్వం తెచ్చిన ఈ నల్ల చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కూకటివేళ్లతో సహా పెకిలించివేసిందని గుర్తుచేశారు.

ఫోటోల పిచ్చికి స్వస్తి.. అధికార రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు

గత పాలకుల అధికార మదంతో సర్వే రాళ్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపై వారి ఫోటోలను ముద్రించుకున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆ ఫోటోల పిచ్చిని రద్దు చేసి, ఇప్పుడు ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రతి రైతుకు జారీ చేస్తోందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో తమ ప్రభుత్వం ముందు వరుసలో ఉంటుందని, 'రైతే రాజు' అనే విషయాన్ని తెలుగుదేశం పార్టీ (కూటమి ప్రభుత్వం) మరోసారి నిరూపించిందని ఆయన పునరుద్ఘాటించారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

అంతకుముందు, బనగానపల్లె చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి హెలిప్యాడ్ వద్ద ఏపీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడంలో కూటమి ప్రభుత్వం 100 శాతం విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కుటిల ఎత్తుగడలను తిప్పికొట్టి, రైతులకు నిజమైన భూ హక్కులను కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

- వాణిజ్య సముదాయాల పరిశుభ్రతలో షరాఫ్ బజార్ ఆదర్శం
- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగర పరిధిలోని కేసీ కెనాల్ బండ్‌పై ఉన్న ఆక్రమణలను సంబంధిత వ్యక్తులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో నగరపాలక వాటిని తొలగించే చర్యలు చేపడుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. గురువారం ఆయన జొహరాపురం నుంచి ఆనంద్ టాకీస్ సమీపం వరకు కేసీ కెనాల్‌కు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు, గుర్రపు డెక్క (హార్స్‌టెయిల్) మొక్కలను పరిశీలించి, వాటి తొలగింపునకు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు సమన్వయంతో కేసీ కెనాల్ పరిసరాలను మరింత పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. గుర్రపు డెక్క (హార్స్‌టెయిల్) మొక్కల తొలగింపు పనులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఆ పనులు పూర్తయ్యే వరకు దోమల నివారణ కోసం డ్రోన్ ద్వారా లార్వీసైడ్ మందును పిచికారీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కేసీ కెనాల్ బండ్‌పై ఆక్రమణలు ఏ పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేసిన కమిషనర్, సంబంధిత వ్యక్తులు వెంటనే స్వచ్ఛందంగా వాటిని తొలగించుకోవాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో నగరపాలక సంస్థ స్వయంగా ఆక్రమణలను తొలగించి, అక్కడ ఉన్న సామగ్రిని స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన కమిషనర్, షరాఫ్ బజార్‌లో ప్రతి వాణిజ్య దుకాణం వద్ద డస్ట్‌బిన్ ఏర్పాటు చేసి పరిశుభ్రతను పాటిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. షరాఫ్ బజార్‌ను ఆదర్శంగా తీసుకుని నగరంలోని ప్రతి వాణిజ్య దుకాణదారుడు తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటరీ సూపర్వైజర్ రమేష్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు జిలాని, నాగేశ్వరరావు, ఫరూక్, హుస్సేన్, అనిల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహణను పరిశీలించిన టిడిపి నాయకులు కే.నాగ సురేష్.



నందికొట్కూరు జులై 9 ఏబీయం పాలెం నందు 80,81, 82 బూత్ లలో ఎస్ ఐ ఆర్ పనులను గురువారం ఏబీయం పాలెం టిడిపి నాయకులు కాటేపోగు నాగ సురేష్ సచివాలయని సందర్శించి బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పెండింగ్ ఫారాలను త్వరగా డిస్పాచ్ చేయాలని, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన వారికి సూచించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహణ విధానంలో తమ బూత్ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కుటుంబం



తిరుమల, జూలై:09 ( పల్లె వెలుగు దినపత్రిక): కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు గురువారం ఉదయం నిర్వహించిన వీఐపీ బ్రేక్ దర్శనంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మితో కలిసి స్వామివారి సన్నిధిలో మొక్కులు చెల్లించుకుని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, సుభిక్షాలతో ఉండాలని ప్రార్థించారు. వారితో పాటు గౌతమ్ యూరాలజీ ఒ కిడ్నీ సెంటర్ అధినేత డాక్టర్ సత్తి గౌతమ్ రెడ్డి, ప్రియాంక రెడ్డి, కుమార్తెలు అవంతిక, సాన్విక, కొవ్వూరి శ్రీకర్ రెడ్డి, కొత్తూరు గ్రామానికి చెందిన రామారెడ్డి కూడా శ్రీవారిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దర్శనం అనంతరం ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, దేవస్థానం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలతో సత్కరించారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలి ! కాత్రేనికోన తహసీల్దార్



కాత్రేనికోన, జూలై 9 (పల్లె వెలుగు దినపత్రిక):ఓటర్లజాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ూ×=) ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాత్రేనికోన మండల తహసీల్దార్ రవి కిరణ్ సంబంధిత బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మండలంలోని బలుసుతిప్ప గ్రామంలోని బూత్ లెవల్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ, బలుసుతిప్ప పరిధిలోని 125 నుండి 129 వరకు గల పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రస్తుతం కేవలం 60 శాతం డిజిటలైజేషన్ మాత్రమేపూర్తయిందని అసహనం వ్యక్తం చేశారు. మిగిలిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలోని వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం చేసుకుని, ఓటర్ల వద్దకు నేరుగా వెళ్లి వివరాలను సేకరించాలి. పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారమ్‌లను వెంటనే పూర్తి చేసి, మ్యాపింగ్ ప్రక్రియను సకాలంలో ముగించాలి. ఓటర్ల జాబితా సవరణలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బూత్లెవల్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు



అనకాపల్లి, జూలై 09(పల్లె వెలుగు దినపత్రిక)ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ శ్రీ బొత్స సత్యనారాయణ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజకీయాల్లో ఎన్నో మైలురాళ్లను అధిగమించి, ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన బొత్స సత్యనారాయణ గారికి పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు తపించే నాయకుడు శ్రీ బొత్స సత్యనారాయణ గారు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జెడ్పీటీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ దొండ రాంబాబు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు శ్రీ బుదిరెడ్డి దేముడుబాబు, 'డి.ఆర్' ఫాలోవర్స్ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు నక్కరాజు ప్రభాకర్ రావు, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు పల్లెల సాయికిరణ్, అలాగే గోపిశెట్టి శ్రీనివాసరావు, యన్నంశెట్టి రవికుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ఐ.పోలవరం, జూలై 09 (పల్లె వెలుగు దినపత్రిక) :- ఐ.పోలవరం మండలం గుత్తినదివి గ్రామం కరవాకులంకలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన తాళ్ల సత్యవతి



కుటుంబాన్ని శాసనసభ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పరామర్శించారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు తక్షణ సహాయంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం ద్వారా త్వరలోనే కొత్త ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నష్టపోయిన కుటుంబానికి తగిన పరిహారం అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రమాదంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న బాధితులు ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి సాగిరాజు సూరిబాబు రాజు కాకర్లపూడి రాజేష్ పురుషోత్తం తహసీల్దార్ స్థానిక ఎస్సై నాయకులు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

## రాజంపాలెంలో ట్యాంక్ నిర్మాణానికి ఆర్థిక సహాయం - పోలేపల్లి సురేంద్ర

రాజంపాలెం, జూలై 09 (పల్లె వెలుగు దినపత్రిక) :- ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన మంచినీటి పథకంలో భాగంగా, వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.



గ్రామంలో శ్రీ సత్యసాయిబాబా వారి సౌజన్యంతో గోదావరి మంచినీటిని అప్‌ల్యాండ్ గ్రామాలకు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో, స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు అందుబాటులో ఉండేలా ట్యాంకును నిర్మిస్తున్నారు. ఈ ట్యాంక్ నిర్మాణానికి సుమారు రూ. 2 లక్షల వ్యయాన్ని ఖర్చు చేయడానికి ఎన్ఆర్ఐ పోలేపల్లి సురేంద్ర (తండ్రి: పోలేపల్లి వెంకటరామారావు) ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలపాటి రాజయోగం, గెడా వెంకటేశ్వరరావు, గెడా శ్రీనివాస్ మాస్టారు, కాకర్ల జగదీష్, పోలేపల్లి హరిచంద్ర ప్రసాద్, నందమూరి పెద్ద సుబ్బారావు, నందమూరి వెంకటేశ్వరావు, బొల్లెంపల్లి రామచంద్రం, పాదం సత్యనారాయణ, కాకర్ల ప్రకాశం, గెడా వెంకటరమణ, గుదే శ్రీను, వట్టికూటి సూర్యారావు, ఇల్లూరి వీర్రాజు, ఆలపాటి సుబ్బారావు, వట్టికూటి నాగేశ్వరరావు, సిద్ధాంతి నెక్కంటి శేఖర్ మరియు పంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ట్యాంక్ అందుబాటులోకి వస్తే స్థానికులకు మంచినీటి ఇబ్బందులు తొలగుతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## ఏడీగా బాధ్యతలు స్వీకరించిన రమేష్..!

కడప, బ్యూరో చీఫ్ జులై 9 సమాచార పౌర సంబంధాల శాఖ వైఎస్ఆర్ కడప జిల్లా



సహాయ సంచాలకులు (ఏ.డి.)గా ఏ. రమేష్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఒంగోలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో డిపిఆర్వోగా భాధ్యతలు నిర్వహించిన ఆయన.. పదోన్నతి పొంది అదే శాఖలో కడప ఏడి గా అధికార బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఎడి రమేష్ మాట్లాడుతూ.. పదోన్నతిపై ఈ జిల్లాలో ఏ.డీ.గా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు.

కార్యాలయంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలో భాగస్వామ్యులే అని, ప్రభుత్వ ఆదేశాలు, ఆశయాలకు అనుగుణంగా, కార్యాలయ నియమ నిబంధనలకు గౌరవిస్తూ.. అందరూ కలిసికట్టుగా స్నేహపూర్వక వాతావరణంలో కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డీఇఇ శ్రీనివాసరావు, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా తదితరులు నూతన ఏడి కి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్లు సదాశివయ్య, కృపాకర్, ఫోటోగ్రాఫర్ సొహైల్, టైపిస్టులు శ్రీవాణి, వర్ధిని, రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మీపతి, అజ్మతుల్లా, టీఏ హరిబాబు, వీరారెడ్డి, విజయ కుమారి, షాహీనా బేగం, ముంతాజ్ బేగం, సునీత, సుభాషిణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల మధ్య సరైన వ్యవధి..
## తల్లి--శిశు ఆరోగ్యానికి భద్రతా కవచం...!

కడప, బ్యూరో చీఫ్ జూలై 9:తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణకు పిల్లల జననాల మధ్య సరైన వ్యవధి అత్యంత అవసరమని, కుటుంబ సంక్షేమంపై ప్రజల్లో విస్తృత అవగాహన



కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం--2026 సందర్భంగా ఈ నెల 11 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న వారోత్సవాల కార్యాచరణ ప్రణాళికపై.. గురువారం రాత్రి కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... "ఆరోగ్యకరమైన గర్భధారణల మధ్య సరైన వ్యవధి.. తల్లి, శిశు శ్రేయస్సుకు పునాది" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని అధికారులకు సూచించారు. నవదంపతులు, గర్భిణులు, బాలింతలు, యువతకు కుటుంబ నియంత్రణ పద్ధతులు, వాటి ప్రయోజనాలపై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు.

గ్రామ, వార్డు సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కుటుంబ నియంత్రణ సేవలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పురుషుల భాగస్వామ్యాన్ని కూడా పెంపొందించాలని సూచించారు. జూలై 11న జిల్లా స్థాయి ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంతో వారోత్సవాలు ప్రారంభమై, 18వ తేదీ వరకు అవగాహన ర్యాలీలు, గ్రామసభలు, సమావేశాలు, ఆరోగ్య శిబిరాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కోసం ప్రతి శాఖ సమిష్టిగా కృషి చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో అదనపు డిఎంహెచ్ఓ డా.రవిబాబు, ఐసీడీఎస్ పీడి రమాదేవి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, వైద్యారోగ్యశాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మహిళా శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమపై రైతులు మొగ్గు చూపాలి....
## ఏ,డి,ఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్.

రుద్రవరం ప్రతినిధి జులై 09 ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు పాడి పరిశ్రమపై మొగ్గు చూపాలని రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ అన్నారు. గురువారం రుద్రవరం లోని ప్రాంతీయ పశు వైద్యశాల ఆవరణలో పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మాట్లాడుతూ పాడి పెంపకంలో పచ్చి గడ్డి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. రుద్రవరంలోపాడి రైతులు సాగుచేసిన సామూహిక బహువార్షిక పశుగ్రాసాలను సందర్శించారు ఈ సంవత్సరం ఎల్లినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని ఈ వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు రైతులు పాడి పరిశ్రమను ఆశ్రయించాలని సూచించారు ఈ ఆర్థిక సంవత్సరంలో రైతులకు ఉపయోగపడే విధంగా 75% సబ్సిడీతో గడ్డిజున్న రకం మరియు మొక్కజొన్న రకం విత్తనములు ప్రభుత్వం అందిస్తుందని వివరించారు అంతేకాకుండా హరిత గోపాలం అనే పథకం కింద ఆసక్తి గల రైతులు పశుగ్రాసం నాటుకునేందుకు వీలుగా జి రామ్ జి పథకం సహకారంతో అందుకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రేపే జాతీయ లోక్ అదాలత్
# : కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 31 బెంచీల ఏర్పాటు
- రాజీపడదగ్గ కేసుల సత్వర పరిష్కారానికి సువర్ణావకాశం
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజలకు సత్వర, ఉచిత న్యాయం అందించడమే లక్ష్యంగా జూలై 11వ తేదీ (రెండవ శనివారం) ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు.

జాతీయ, రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు కర్నూలు, నంద్యాల జిల్లాలలోని అన్ని న్యాయస్థానాల్లో ఈ లోక్ అదాలత్ జరగనుంది. కోర్టుల్లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రాజీపడదగిన సివిల్, క్రిమినల్ మరియు ప్రిలిటిగేషన్ (కోర్టుకు వెళ్ళే ముందు దశలో ఉన్న)



కేసులను ఈ సందర్భంగా పరిష్కరించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

విస్తృతంగా ప్రత్యేక బెంచీల ఏర్పాటు

కక్షిదారుల సౌకర్యార్థం మరియు కేసుల వేగవంతమైన పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు కార్యదర్శి తెలిపారు.

కర్నూలు జిల్లా కోర్టు ఆవరణంలో: 8 ప్రత్యేక బెంచీలు

ఉమ్మడి జిల్లాలోని మిగతా మండల కేంద్రాలలో: 23 ప్రత్యేక బెంచీలు

మొత్తంగా 31 బెంచీలను లోక్ అదాలత్ కోసం అందుబాటులో ఉంచినట్లు వివరించారు.

కక్షిదారులకు విజ్ఞప్తి:

"లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాకుండా ఉభయ పక్షాల మధ్య సఖ్యత పెరుగుతుంది. కక్షిదారులందరూ ఈ సువర్ణావకాశాన్ని ఉపయోగించుకుని, తమ తమ కేసులను రాజీపూర్వకంగా, సామరస్యంగా పరిష్కరించుకోవాలి." -- బి.లీలా వెంకట శేషాద్రి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి.

# ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి

● ఓటర్లకు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి ● ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన 234, 235, 236, 246 పోలింగ్ కేంద్రాల పరిధిలోని పాతబస్తీ గడ్డ స్ట్రీట్, నాగలకట్ట, ఈద్గా వీధి తదితర ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించారు.

ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు, బీఎల్‌వోలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మైక్ ద్వారా ఇంటింటికీ తిరుగుతూ ఎస్ఐఆర్‌పై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియ ఆవశ్యకతను వివరించారు. అలాగే ఈ నెల 11, 12 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించనున్న ప్రత్యేక శిబిరాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. మరో నాలుగు రోజుల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగియనున్నందున ఓటర్లు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తమ ఎన్యూమరేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం అందుకున్న వారు దానిని పూర్తిగా నింపి సంబంధిత బీఎల్‌వోకు అందజేయాలని తెలిపారు. ప్రతి ఎన్యూమరేషన్ ఫారంపై సంబంధిత బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్ ముద్రించి ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా ఎన్యూమరేషన్ ఫారం అందుకోకపోతే, భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో తమ ఓటరు గుర్తింపు (ఈపిక్) సంఖ్య నమోదు చేయడం ద్వారా సంబంధిత బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్ తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం బీఎల్‌వోను సంప్రదించి ఎన్యూమరేషన్ ఫారం పొందాలని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారానికి పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు ప్రతిని జతచేసి, 2002 సంవత్సరపు ఓటరు వివరాలు లేదా అందుబాటులో లేకపోతే ఓటరు పూర్వికుల ఓటరు వివరాలను నమోదు చేసి సంబంధిత బీఎల్‌వోకు అందజేయాలని కోరారు.ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు ఈ నెల 11, 12 తేదీల్లో (శనివారం, ఆదివారం) అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం అందని వారు, ఫారం అందినా ఇంకా బీఎల్‌వోకు సమర్పించని వారు ఈ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకుని తమ ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా పోలింగ్ కేంద్రాల్లోనే అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవచ్చన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడ ఓటు హక్కు వినియోగించుకున్నారో అదే పోలింగ్ కేంద్రానికి పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు, 2002 సంవత్సరపు ఓటరు వివరాలు లేదా ఓటరు పూర్వికుల వివరాలతో వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఈఆర్వో సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఆర్వో, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సూపర్వైజర్లు మంజూర్ బాషా, వాజిద్, మన్సూర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజు, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహసీల్దార్ సమావేశం

**పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జేసీ, తహసీల్దార్ ఆంజనేయులు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు మండల పరిధిలో ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా సవరణలపై తహసీల్దార్ ఆంజనేయులు గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన:

ఈ సమావేశం అనంతరం జాయింట్ కలెక్టర్ (జేసీ) ఆదేశాల మేరకు పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముజఫర్ నగర్ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాల సంఖ్య 116, 123, 126 లతో పాటు 127 వ నంబర్ పోలింగ్ కేంద్రాన్ని జేసీ, తహసీల్దార్ ఆంజనేయులు స్వయంగా సందర్శించారు.

ఆయా కేంద్రాల్లో మౌలిక వసతులు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలను వారు నిశితంగా పరిశీలించారు. కేంద్రాల పరిధిలో ఎలాంటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సరైన దృవపత్రాలు కలిగి ఉండాలి.

- ఎస్ఐ జయశేఖర్

కొత్తపల్లి – వాహదారులు సరైన దృవపత్రాలు కలిగి ఉండాలని ఎస్ఐ జయశేఖర్ సూచించారు. గురువారం సాయంత్రం కొత్తపల్లి, బావాపురం గ్రామాల మధ్య వాహనాల తనికీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా వాహదారులకు రూ.4400 జరిమాన, సరైన దృవపత్రాలు లేని వాహదారులు 10 మందిపై కేసునమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్వీచక్ర వాహదారుడు లైసెన్స్ తో అన్ని దృవపత్రాలు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్లేకుండా బైకు నడపకూడదన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.



# నందిగాం లో ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనుల పరిశీలన ! వేగవంతం



నందిగాం, జూలై 09 (పల్లె వెలుగు దినపత్రిక) :– శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం లో దశాబ్దాల కల.. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పడకేసిన ఈ ప్రాజెక్టుకు ఇప్పుడు మోక్షం లభించబోతోంది. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో, మళ్ళీ నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నిధుల కొరత, పాలనాపరమైన వైఫల్యాలతో ఈ ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచిపోయాయి. దీనివల్ల రైతులకు సాగునీరు అందక, పంటలు పండక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ, ప్రస్తుత రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కొలువుదీరాక పరిస్థితులు మారుతున్నాయి. ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షి స్తున్నారు. ఇందులో భాగంగా నందిగాం మండల టీడీపీ నాయకులు ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి, పనుల తీరును పరిశీలించారు. పనులు ఎందుకు మందగించాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ..గత ప్రభుత్వం రిజర్వాయర్ పనులను పట్టించుకోకుండా, ప్రజలను మోసం చేసింది. కానీ, మంత్రి అచ్చెన్నాయుడు బాధ్యత తీసుకుని, నిధులు విడుదల చేయించి పనులను పరుగులు పెట్టిస్తున్నారు. త్వరలోనే ఈ రిజర్వాయర్ పూర్తి చేసి నందిగాం మండల రైతులకు సాగునీరు అందిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగాం మండల టీడీపీ ముఖ్య నాయకులు పినకాన అజయ్ కుమార్, పోలాకి చంద్రశేఖర్, పినకాన జోగారావు, మళ్ల బాలకృష్ణ, సబ్బి జానకిరావు, కొన్ని సతీష్, కొన్ని జయరాంలతో పాటు స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్యారమ్స్ లో సత్తా చాటిన అనకాపల్లి సర్కిల్ ! జాతీయ స్థాయికి మోసూరి సత్యనారాయణ




పరవాడ, జూలై 9 (పల్లె వెలుగు దినపత్రిక):నెల్లూరు వేదికగా జరిగిన 'ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ స్పోర్ట్స్ కౌన్సిల్' క్యారమ్స్ టోర్నమెంట్‌లో అనకాపల్లి సర్కిల్ జట్టు అద్భుత ప్రదర్శన తో మెరిసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సర్కిళ్ల మధ్య జరిగిన హోరాహోరీ పోటీల్లో అనకాపల్లి క్రీడాకారులు తమ సత్తా చాటి, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. కెప్టెన్ మోసూరి సత్యనారాయణ నేతృత్వంలో బరిలోకి దిగిన అనకాపల్లి సర్కిల్ జట్టు, ఆద్యంతం క్రమశిక్షణ తో కూడిన ఆటను ప్రదర్శించింది. సింగిల్స్ మరియు టీమ్ ఈవెంట్ విభాగాల్లో ప్రత్యర్థులకు గట్టి పోటీనిస్తూ తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు. ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ నే, క్రీడల్లోనూ ప్రతిభను కనబరచడం పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి. ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ వ్యక్తిగత ప్రతిభను కనబరిచిన జట్టు కెప్టెన్ మోసూరి సత్యనారాయణను, జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. వచ్చే నెలలో తిరుపతిలో జరగనున్న ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో ఆయన అనకాపల్లి సర్కిల్ ప్రతినిధిగా పాల్గొననున్నారు. ఈ ఎంపికతో సర్కిల్ స్థాయి నుంచి జాతీయ స్థాయికి గుర్తింపు లభించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ విజయ ప్రస్థానంలో జట్టు కెప్టెన్ మోసూరి సత్యనారాయణతో పాటు ఆర్. సంతోష్ కుమార్, కె. రమేష్ (రెస్కో), వి. శేఖర్ కీలక పాత్ర పోషించగా, జట్టు మేనేజర్‌గా ఆర్. దుర్గాప్రసాద్ వ్యవహరించారు. క్రీడలు ఉద్యోగుల్లో ఐక్యతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని విద్యుత్ శాఖాధికారులు, సహచర ఉద్యోగులు జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ అద్భుతమైన విజయం సాధించిన మోసూరి సత్యనారాయణ కి మరియు అనకాపల్లి సర్కిల్ జట్టు సభ్యులకు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

# పందలపాక కళాశాల విద్యార్థినులకు స్టడీ మెటీరియల్స్ బహుకరణ




బిక్కవోలు,జులై:09(పల్లె వెలుగుదినపత్రిక) తూర్పు గోదావరి జిల్లా అనపర్తినియోజకవర్గం బిక్కవోలు మండలం పి.ఎం .సి. పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ జూనియర్ కళాశాల పందలపాక నందు 60మంది మొదటి ద్వితీయ సంవత్సర బాలికలకు ఎంపీసీ సీఈసీ గ్రూపులకు స్టడీ మెటీరియల్స్ ను పందలపాకు ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పడాల కృష్ణారెడ్డి యు ఎస్ ఏ వారి కుటుంబ సభ్యులు సౌజన్యంతో ఏర్పాటుచేసి విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పందలపాక బాలికల కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాల తో పాటు మరిన్ని సౌకర్యాల తో పాటు సుమారు 30 వేల రూపాయల తో స్టడీ మెటీరియల్స్ స్వర్గీయ పడాల కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు అందజేశారని వారి కుటుంబ సభ్యులకు పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి అవకాశాన్ని అందుపుచ్చు కోవడానికి విద్యార్థులు ఉన్నతమైన టువంటి జ్ఞానంతో మంచిమార్కులను తెచ్చుకుని కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని దాని ద్వారా మరింత మంది దాతలు కళాశాలకు చేయూతనిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు కార్యదర్శి కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి కోశాధికారి చౌదరి పందలపాక సొసైటీ అధ్యక్షులు పడాల సూర్యనారాయణ రెడ్డి కమిటీ సభ్యులు తాడి అరవిందం సత్తి అచ్యుత రామారెడ్డి సుబ్బారెడ్డి తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు పంపన వీర సత్యనారాయణ జక్క వీరభద్రం కళాశాల అధ్యాపక బృందం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### తరతరాల సాగుభూమికి పట్టాలివ్వండి ! టీ.నర్సాపురం తహసీల్దార్‌కు 200 రైతు కుటుంబాల వినతి

టీ.నర్సాపురం, జూలై 9 (పల్లె వెలుగు దినపత్రిక): ఏలూరు జిల్లా,



టీ.నర్సాపురం మండలం, తేడ్లం పంచాయతీ పరిధిలోని లింగారావు పాలెం రెవెన్యూ గ్రామంలో వంద సంవత్సరాలకు పైగా భూములను సాగు చేసుకుంటున్న సుమారు 200 రైతు కుటుంబాలు తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన రైతులు సర్వే నంబర్లు 1 నుండి 45 వరకు ఉన్న భూములను సుమారు 100 సంవత్సరాలుగా సాగుచేసు కుంటూ జీవనాధారాన్ని పొందుతున్నారు. అయితే,తమకు తెలియకుండానే ఇటీవల ఈ భూములను ఆన్‌లైన్‌లో ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని రైతులు ఆరోపించారు. ప్రస్తుతం తాము సాగు చేసుకుంటున్న భూముల్లోకి వెళ్లకుండా కొందరు అడ్డుకోవడమే కాకుండా, బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత భూములపై వెంటనే అధికారిక రీసర్వే నిర్వహించాలి.

తరతరాలుగా సాగు చేసుకుంటున్న ప్రస్తుత రైతులకు భూ యాజమాన్య హక్కులు కల్పిస్తూ పట్టాలు జారీ చేయాలి. ప్రస్తుత రైతుల పేరిట ఇ-పట్టాదారు పాస్‌బుక్‌లను మంజూరు చేసి, భూములపై ఉన్న సందేహాలను నివృత్తి చేయాలి. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉప్పె రాజ్ కుమార్ రెడ్డి, రామస్వామి, కొర్రపోలు భాస్కర్ రెడ్డి, కొర్రపోలు రవిచంద్రశేఖర్ రెడ్డి, గంజి స్టీఫెన్, దాసరి సుబ్బారావు, పీక మల్లికార్జునరావు, గద్దె ప్రకాష్ రావు తదితర రైతులు పాల్గొన్నారు. తమ గోడును ఆలకించి, తక్షణమే స్పందించి భూ సమస్యను పరిష్కరించా లని వారు తహసీల్దార్ ను కోరారు.

# గోకవరంలో ఘనంగా ప్రారంభమైన వై నాట్ ఎలక్ట్రానిక్స్ షోరూం




గోకవరం, జూలై 09 (పల్లె వెలుగుదినపత్రిక) :– గోకవరం గ్రామం కోరుకొండ రోడ్డులో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మరియు హోమ్ అప్లయన్సెస్ సంస్థ వై నాట్ తన 43వ బ్రాంచ్‌ను గురువారం ఉదయం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి లాయిడ్ బ్రాంచ్ మేనేజర్ అబ్దుల్ రహీం, ప్రీతి కిచెన్ అప్లయన్సెస్ మేనేజర్ పి. శివకృష్ణ, సెయింట్ గోబెయిన్ గ్లాస్ టీమ్ లీడర్ మరిరెడ్డి చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు. 2022 నుండి 2025 వరకు టైమ్స్ ఆఫ్ ఇండియా మరియు ఆసియా టుడే సంస్థల నుండి ఉత్తమ ఎలక్ట్రానిక్స్ మరియు హోమ్ అప్లయన్సెస్ స్టోర్ అవార్డును పొందిన ఈ సంస్థ, ఇప్పుడు గోకవరం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ కార్యక్రమంలో గోకవరం మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ పాలూరి బోసు బాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు మలిరెడ్డి వెంకట శ్రీధర్ పాల్గొన్నారు. ఎల్జీ, శాంసంగ్, వర్ల్పూల్, సోనీ, బోష్, హైయర్, లాయిడ్, డైకిన్, హిటాచి, పానాసోనిక్, డెల్, హెచ్పి, వివో, ఏసర్, వోబుల్ వంటి ప్రముఖ కంపెనీల ఉత్పత్తులు ఇక్కడ లభిస్తాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ధరలు, ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని బ్రాంచ్ నిర్వాహకులు జె.వి. రాయుడు పేర్కొంటూ, గోకవరం మరియు కోరుకొండ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

### శనివారం రంపచోవరంలో విద్యుత్ నిలిపివేత: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.



రంపచోడవరం,జూలై 09(పల్లె వెలుగు దినపత్రిక): రంపచోడవరం మండలం లో విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక. పట్టణంతో పాటు మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది. 33/11 కె.వి సబ్–స్టేషన్ లో చేపట్టనున్న వార్షిక మరమ్మతులు, లైన్ల ఆధునీకరణ మరియు చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ ట్రిమ్మింగ్) పనుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అచ్యుతా చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మరమ్మతుల కారణంగా జూలై 11, 2026 శనివారం రోజున ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. రంపచోడవరం ప్రధాన పట్టణం. సబ్–స్టేషన్ పరిధిలోకి వచ్చే సమీపంలోని అన్ని గ్రామాలు, మరియు కాలనీలు. నిర్వహణ పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని,వినియోగదారులు తమకు అవసరమైన పనులను అంతరాయం లేని సమయాల్లో పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే ఈ అసౌకర్యాన్ని వినియోగదారులు గమనించి, శాఖకు సహకరించాలని కోరారు. నిర్ణీత సమయం కంటే పనులు త్వరగా పూర్తయితే, ముందుగానే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు పేర్కొన్నారు

# అట్టహాసంగా ప్రారంభమైన శుభప్రదం షోరూం ! హాజరైన నటి అనసూయ

విజయవాడ,09(పల్లె వెలుగు దినపత్రిక): నగరంలోని బీసెంట్ రోడ్డు, మోడరన్ సూపర్ మార్కెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'శుభప్రదం'షోరూంను ప్రముఖ సినీ నటి అనసూయ భరద్వాజ్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "లేడీస్ ఫస్ట్.. ఫ్యాషన్ లో బెస్ట్" అనే నినాదంతో వస్తున్న ఈ షోరూంలో మహిళలకు అవసరమైన అన్ని రకాల చీరలు, డ్రస్మెటీరియల్స్, వన్ గ్రామ్ జ్యువెలరీ ఒకే చోట లభించడం అభినందనీయమని కొనియాడారు. ధరలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండటం విశేషమని ఆమె పేర్కొన్నారు. షోరూం చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ, 32 ఏళ్ల అనుభవంతో వినియోగదారుల కోసం తక్కువ ధరకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నా మని తెలిపారు. ఇక్కడ ?99 నుండి ?40,000 వరకు అన్ని రకాల లేడీస్ వేర్ లభిస్తాయని చెప్పారు. మధ్య తరగతి ప్రజలు కూడా రిచ్‌గా కనిపించాలనే ఉద్దేశంతోనే ఈ నాలుగో బ్రాంచ్‌ను విజయవాడలో ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు సునీత, జ్ఞానేశ్వర్, భవానీ, రోహన్ తదితరులు పాల్గొన్నారు.



### తప్పుడు ప్రచారాలను నమ్మకండి.. గాంధీ బ్యాంక్ స్పష్టీకరణ.

విజయవాడ, జులై 9 (పల్లె వెలుగు దినపత్రిక):గాంధీ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌పై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని చైర్మన్ వేమూరి వెంకట్రావు స్పష్టం చేశారు. బ్యాంకు ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అధికారులు నిర్వహించిన విచారణలో ఎలాంటి అక్రమాలు లేవని తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 98 ఏళ్ల చరిత్ర కలిగిన తమ బ్యాంక్ త్వరలో శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమవుతోందని, రూ. 9 కోట్ల లాభాలతో రాష్ట్రంలోనే ఉత్తమ బ్యాంకుగా కొనసాగుతోందని పేర్కొన్నారు. పటమటలో అత్యాధుని క కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు, శాఖల విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. మీడియా సంస్థలు వాస్తవాలు తెలుసుకుని, బ్యాంకును సంప్రదించిన తర్వాతే వార్తలు ప్రచురించాలని వైస్ చైర్మన్ ఏకే అన్సారీ కోరారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండ ! పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, జూలై 09(పల్లె వెలుగు దినపత్రిక): అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం పార్క్ సెంటర్ వద్ద నేడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. 81, 80, మరియు 84వ డివిజన్ల పరిధిలోని లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ అనకాపల్లి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రంలోని ప్రతి ఇంటికి చంద్రబాబు నాయుడు ఒక పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పనిచేస్తోంది. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటు లో ఉంటూ, బాధితుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు మరియు నాయకులు మళ్ళాసురేంద్ర, ఆంధ్రప్రదేశ్ గవర కార్పొరేషన్ చైర్మన్ మాదంశెట్టి నీలబాబు, బోడెడ జోగి నాయుడు,వీరితో పాటు పెద్ద సంఖ్య లో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి.

కొత్తపల్లి – పల్లె వెలుగు వాహదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని ఎస్ఐ జయశేఖర్ సూచించారు. గురువారం సాయంత్రం కొత్తపల్లి, బావాపురం గ్రామాల మధ్య వాహనాల తనికీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా వాహదారులకు రూ.4400 జరిమాన, సరైన ధృవపత్రాలు లేని వాహదారులు 10 మందిపై కేసునమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్వీచక్ర వాహదారుడు లైసెన్స్ తో అన్ని ధృవపత్రాలు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్లేకుండా బైకు నడపకూడదన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com